## ముగ్గురు విద్యార్థులు నీట మునిగి మృతి

- పెద్దారవీడు మండలం కొత్తపల్లి గ్రామంలో తీవ్ర విషాదం
- తల్లిదండ్రులకు మిగిల్చిన తీవ్ర శోభ

6


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


## తుంగతుర్తిలో... అకాల వర్షంతో అతలాకుతలం..

- కేశవపురం సంగం, కోదూరు, బంధాల వద్ద ఉధృతంగా వర్షపునీరు.. రాకపోకలు పూర్తిగా బంద్
- అప్రమత్తంగా ప్రజలు ఉండాలన్న అధికారులు...

➢ మిగతా 5వ పేజీలో..

సూర్యాపేట సోమవారం 02-09-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 190 పేజీలు: 4 వెల: రూ.1/-

# ఏపీకి రాకపోకల బంద్..

## మహారాష్ట్ర, కర్ణాటకకు కూడా..



- కోదాడ వద్ద జాతీయ రహదారిపైకి పాలేరు బ్యాక్ వాటర్
- నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపైకి వాహనాలు
- ఖమ్మం-సూర్యాపేట మార్గం మూత
- శ్రీశైలం వద్ద విరిగిన కొండచరియలు
- ఘాట్ రోడ్డుపై నిలిచిన రాకపోకలు
- భారీ వర్షాలతో 80 రైళ్ల రద్దు
- వరంగల్ మీదుగా విజయవాడ వెళ్లేవన్నీ..
- పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న ట్రాక్‌లు
- జాతీయ రహదారిపైకి పాలేరు బ్యాక్ వాటర్
- ఏపీలోనూ నందిగామ వద్ద రోడ్డుపైకి నీరు
- హైదరాబాద్- విజయవాడ వాహనాల నిలిపివేత
- పెన్‌గంగాతో మహారాష్ట్ర రాకపోకలకు ఆటంకం
- శ్రీశైలం రోడ్డులో విరిగిపడిన కొండచరియలు
- మహబూబాబాద్‌లో కొట్టుకుపోయిన రైల్వేట్రాక్

హైదరాబాద్, సెప్టెంబరు 01 ( నిజం చెపుతాం న్యూస్ ) ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ ప్రవాహం ప్రధాన రహదారులపైకి వచ్చి వాహనాలు ప్రయాణించేందుకు తీవ్ర ఆటంకం కలిగిస్తోంది. దీనికితోడు పలుచోట్ల వరద ప్రవాహానికి రహదారులు దెబ్బతిన్నాయి. దీంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచి పోతున్నాయి. తెలంగాణ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌తో పాటు అటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు కూడా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద పాలేరు బ్యాక్ వాటర్ జాతీయ రహదారి 65పైకి చేరడంతో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్‌ను మళ్లించారు మరోవైపు ఏపీలోని కృష్ణాజిల్లా నందిగామ వద్ద కూడా .65వ నంబర్ జాతీయ రహదారిపైకి నీరుచేరడంతో రాకపోకలకు ఆటంకం కలిగింది. మున్నేరు వాగు పొంగడంతో ఐతవరం సమీపంలోని జాతీయ రహదారిపై నీరు నిలిచింది.

దీంతో ఆదివారం మధ్యాహ్నం నుంచే హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలను కీసర టోల్‌ప్లాజా వద్ద అక్కడి పోలీసులు నిలిపివేశారు. నార్కట్‌పల్లి నుంచి 65వ నెంబర్ జాతీయరహదారిపై ట్రాఫిక్‌ని నార్కట్‌పల్లి-అద్దంకి హైవేకు మళ్లించగా.. ఈ రోడ్డుపై రద్దీ పెరిగింది. నల్లగొండ జిల్లాలోని నార్కట్‌పల్లి నుంచి దామరచర్ల వరకు ట్రాఫిక్ రద్దీ రాత్రి వరకూ కొనసాగింది విజయవాడ నుంచి వయా గుంటూరు, అద్దంకి, మిర్యాలగూడ, నల్లగొండ, హైదరాబాద్‌కు వాహనాలు మళ్లించారు. విజయవాడ నుంచి ఖమ్మంకు వెళ్లే ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులుపడ్డారు. కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జి వద్ద ఐదు అడుగుల మేర నీరు ప్రవహిస్తుండటంతో హైదరాబాద్- విజయవాడ రాకపోకలు నిలిచిపోయాయి.

ఖమ్మం మీదుగా మున్నేరువాగు ప్రవాహం పెరగడంతో బైపాసలోని మున్నేరు బ్రిడ్జినుంచి రాకపోకలను నిలిపివేశారు. మున్నేరు బైపాస్ బ్రిడ్జి చెంతకు మున్నేరు వరద చేరడంతో మున్నురు బ్రిడ్జి ఊగింది. కొంత పగుళ్లు రావడంతో సాయంత్రంనుంచి వాహనాలు నిలిపివేశారు. మరోవైపు పాలేరు అలుగుల ద్వారా వస్తున్న నీరు ఖమ్మం-సూర్యాపేట ప్రధానరహదారి పైనుంచి భయంకరంగా ప్రవహించడంతో ఆదివారం ఉదయం నుంచి రాకపోకలు నిలిపివేశారు. దీంతో ఖమ్మం మీదుగా సూర్యాపేటకు రాకపోకలు నిలిచిపోయాయి. ఖమ్మం నుంచి మధిరకు రాకపోకలు నిలిచాయి మధిర-బోనకల్, మధిర-పెనుగంచిపోలువైపు రోడ్లపై నీరు చేరడంతో విజయవాడ వైపు వెళ్లే వాహనాలు నిలిపివేశారు.

### బీబీనగర్ వద్ద రాకపోకల నిలిపివేత..

యాదాద్రి జిల్లాలోని బీబీనగర్ మండలం రుద్రవెల్లి బ్రిడ్జి, వలిగొండ మండలం సంగెం వద్ద బ్రిడ్జిల వద్ద రాకపోకలు నిలిపివేశారు. మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ వద్ద జాతీయ రహదారి 167ఎన్ పనుల్లో భాగంగా బ్రిడ్జి పనులు సాగుతుండగా, సర్వీసరోడ్ తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో హన్వాడ మీదుగా వెళ్ళే మహబూబ్‌నగర్ – కొడంగల్ వాహనాలను కోయిల కొండ మీదుగా దారి మళ్లించారు. నవాబ్‌పేట మండలంలో తాళ్లవాగు వంతెనపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు. నవాబ్‌పేట మండలం కారూర్-మల్లారెడ్డిపల్లి రహదారికి కోసుకుపోవడంతో రాకపోకలను నిలిపివేశారు. జడ్చర్ల మండలం గోప్లాపూర్-లింగంపేట వెళ్లే దారిలో గంజి వాగు వంతెనపై నుంచి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లా ఏటూరునాగారం-వరంగల్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. మరో వైపు ఆదిలాబాద్ జిల్లాలోని ఆనంద్‌పూర్ వద్ద పెన్‌గంగా నదిపై ఉన్న బ్రిడ్జిపై నుంచి వరదనీరు ప్రవహిస్తుండడంతో మహారాష్ట్రకు రాకపోకలు నిలిచిపోయాయి.

### కొట్టుకుపోయిన రైల్వే ట్రాక్.. రైళ్ల రద్దు

మహబూబాబాద్ జిల్లాలోని కేసముద్రం-ఇంటికన్నె రైల్వేస్టేషన్‌ల మధ్య 418 కిలోమీటర్ వద్ద పెద్ద మోరి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో ఈ ప్రాంతంలో 30 మీటర్ల పొడవు రైల్వే ట్రాక్ కొట్టుకుపోయి పట్టాలు గాలిలో వేలాడుతున్నాయి. మరోవైపు మహబూబాబాద్- తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య 432 కిలోమీటర్ వద్ద 20 మీటర్ల పొడవు వరద ఉధృతికి రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. ఇలా కేసముద్రం స్టేషన్‌కు ఇరువైపులా రైల్వేట్రాక్ కొట్టుకుపోవడంతో మహబూబాబాద్, కేసముద్రం, డోర్నకల్ రైల్వేస్టేషన్‌లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి. కేసముద్రం రైల్వేస్టేషన్‌లో బెంగళూరు ధన్‌వాడ, ధన్‌వాడ బెంగళూరు సంఘమిత్ర అప్‌అండ్‌డౌన్ వైపునకు వెళ్లే రైళ్లు నిలిచిపోయాయి. ఈ రెండు రైళ్లలో సుమారు 6 వేల మంది ప్రయాణికులు ఉన్నారు.



## తెలంగాణలో వర్ష భీభత్సంపై ప్రధాని మోడీ ఆరా..

**హైదరాబాద్, సెప్టెంబరు 01** ( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో వరద తీవ్రత ఎలా ఉందంటూ ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి రాష్ట్ర స్థితిగతులను ఆరా తీశారు. రాష్ట్రంలో వరద పరిస్థితులు, జరిగిన నష్టాన్ని ప్రధాని మోడీ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం, వరదలతో వాటిల్లిన అపార నష్టాన్ని ప్రధాని దృష్టికి సీఎం రేవంత్ తీసికెళ్లారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలను, తీసుకున్న జాగ్రత్తలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీకి వివరించారు.ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించినట్లుగా ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ముందస్తు చర్యలతో ప్రాణనష్టం సంభవించకుండా అప్రమత్తంగా వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని మోడీ అభినందించారు.ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సేవలందించే హెలీకాప్టర్లను పంపిస్తామని ప్రధాని మోడీ హామీనిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవసరమైన వరద సహాయక చర్యలను చేపట్టనున్నట్లు ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

## చంద్రబాబుకు ప్రధాని ఫోన్.. వరద పరిస్థితిపై ఆరా

**అమరావతి, సెప్టెంబరు 01** ( నిజం చెపుతాం న్యూస్ )



భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోడీ ఆరా తీశారు. ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్లో మాట్లాడారు. రాష్ట్రంలో వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి చంద్రబాబును అడిగి ప్రధాని మోడీ తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వపరంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబుకు ప్రధాని మోడీ హామీ ఇచ్చారు.

ప్రస్తుతం జరుగుతున్న వరద సహాయ చర్యలపై ప్రధానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వంలోని ఆయా శాఖలకు ఆదేశాలు ఇచ్చామని, రాష్ట్రానికి అవసరమైన సహాయం చేయాలని ఆదేశించానని ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపిన ప్రధాని మోడీ తెలిపారు.తక్షణమే ఆయా శాఖల నుంచి రాష్ట్రానికి అవసరమైన సామాగ్రి పంపేందుకు ఆదేశాలు ఇచ్చామని వివరించారు. రాష్ట్రానికి అవసరమైన సాయం అందిస్తామని మరోసారి ప్రధాని హామీ ఇచ్చారు. కేంద్ర సహాయంపై ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు.



## వర్షం భీభత్సంతో 117 గ్రామాలకు రాకపోకలు బంద్

**హైదరాబాద్, సెప్టెంబరు 01** ( నిజం చెపుతాం న్యూస్ )

భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతుండటంతో తెలంగాణలోని పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయి. ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం సాయంత్రం వరకు అందిన ప్రాథమిక సమాచారం మేరకు 117 గ్రామాలకు భాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లు పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది.ఆయా గ్రామలకు వెళ్లే రాహదారులు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నాయని పేర్కొంది. అత్యధికంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 33 గ్రామాలకు వెళ్లే రహదారులు దెబ్బతినగా, కరీంనగర్‌లో 20 గ్రామాల రోడ్లు పాడయ్యాయి. 20 గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి.

మహబూబాబాద్‌లో 30 గ్రామాలు, ఉమ్మడి మెదక్ లో 8 గ్రామాలకు, నిజామాబాద్ లో 7 గ్రామాలకు, నల్గొండ లో 4 గ్రామాలకు వెళ్లే రహదారులు కొట్టుకపోయాయి. ఇప్పటి వరకు క్షేత్ర స్థాయి నుంచి అందిన సమాచారం మేరకు మొత్తం 117 గ్రామాలకు రాకపోకలు పూర్తి స్థాయిలో నిలిచిపోయాయి.

## నేడు విద్యాసంస్థలకు సెలవు

### తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో..



**హైదరాబాద్, సెప్టెంబరు 01** ( నిజం చెపుతాం న్యూస్ )

భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లలు, కళాశాలలు, విద్యా సంస్థలకు సోమవారం సెలవు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను విద్యా శాఖ ఆదివారమే జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా రెండ్రోజు లుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. చాలా చోట్ల ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదు. సోమవారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చ రించింది. ఈ నేపథ్యంలోనే విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాగా, జేఎన్‌టీయూ, ఓయూ పరిధిలో సోమవారం జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు.

రాష్ట్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలతో ప్రజటు అల్లాడిపోతున్నారు. ఇక రేపు (సెప్టెంబర్ 2) కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో రేపు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు.ఏపీ సీఎం చంద్రబాబు కూడా రేపు సోమవారం నాడు విద్యాసంస్థలకు సెలవు అని అధికారికంగా ప్రకటించారు. ఆదేశాలు పాటించని ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సహాయక చర్యల్లో భాగం కండి..



### బీఆర్ఎస్ కార్యకర్తలకు హరీష్ రావు పిలుపు

**హైదరాబాద్, సెప్టెంబరు 01** ( నిజం చెపుతాం న్యూస్ ) భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం సిద్ధిపేట నియోజకవర్గ నాయకులతో హరీష్‌రావు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా చెక్ డ్యామ్‌లు, చెరువుల పరిస్థితి ఆరా తీశారు. శిథిలావస్థలో ఉన్న నివాసంలో ఉంటున్న వారిని తాత్కాలికంగా సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు. వర్షాలకు నష్టం పోయిన వారికి నష్ట పరిహారం అందించే విధంగా చొరవ చూపాలన్నారు.అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయటకి రావద్దని సూచించారు. రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు సమన్వయం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే హరీష్ రావు సూచించారు.

### సహాయక చర్యల్లో నిర్లక్ష్యం వద్దు

నల్గొండ జిల్లా దేవరకొండలో భారాస నేత, మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎక్కడికక్కడ అత్యవసర సేవలందించేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.”అవసరమైతే సైన్యం సహాయం తీసుకోవాలి.. ప్రత్యేక హెలికాప్టర్‌లు తెప్పించాలన్నారు. పూర్తిగా నిండిన చెరువులు కాలువలు తెగకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎక్కడికక్కడ ఆపదలో ఉన్న బాధితులకు సహాయక చర్యలు అందించాలి. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయి అంటున్నారు.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అధికారు లకు సెలవులు రద్దుచేసి 24 గంటలు అప్రమత్తంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి” అని సూచించారు.

## వరద సహాయక చర్యలు ముమ్మరం చేశాం

➢ మిగతా 4వ పేజీలో..

## శిథిలావస్థకు చేరిన ఎస్సీ బాలుర వసతి గృహం

6

## పద్మశాలి యువజన సంఘం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేత



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 1,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం పద్మశాలి యువజన సంఘం గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా విడం సాయి కిషోర్ నేతను ఏకగ్రీవంగా కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విడం సాయి కిషోర్ నేత మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గణేష్ ఉత్సవాలు గ్రామ ప్రజలు ఆనంద ఉత్సాహాలతో నిర్వహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సురేపల్లి జవహర్, విడం వినోద్,సింగం కృష్ణ,సంగిశెట్టి నరేష్, గర్దాస్ రాఘవేంద్ర,సింగం భాస్కర్,వంగరి కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కులుస్తున్న నేపథ్యంలో సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల వైద్యాధికారులు డాక్టర్ ఇజ్రత్%ఢ%డాక్టర్ తరుణ్**



రిపోర్టర్ కృష్ణ,నాంపల్లి, సెప్టెంబరు1,(నిజం చెపుతాం):నాంపల్లి మండలం ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ తరుణ్,ఇజ్రత్ ప్రజలకు తెలియజేశారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, ప్రభులే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధుల నుండి రక్షించుకోగలరని తెలియజేశారు. జ్వరం,ఇతర కారణాలవల్ల ఇబ్బందులు గురైన వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చూయించుకోవాలని,అవసరమైన వారు వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది,ఆశ వర్కర్లు,అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మయ్య గారి అంత్యక్రియల్లో పాల్గొని వారికి పూల మాలలు వేసి ప్రత్యేక నివాళులు అర్పించారు...

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి**



మోటకొండూరు: సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)

మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ కొణితల మహేందర్ గారి బాబాయ్ కొణితల లక్ష్మయ్య గారు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆలేరు నియోజకవర్గ సీనియర్ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి లక్ష్మయ్య గారి అంత్యక్రియల్లో పాల్గొని లక్ష్మయ్య గారి భౌతికగాయనికి పూల మాలలు వేసి ప్రత్యేక నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు నరసింహ్మ ముదిరాజ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్ 1,(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణపురం కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు కుక్కల నరసింహ్మ ముదిరాజ్ తెలిపారు. బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల వాతావరణ శాఖ వారు ఇంకా 4 నాలుగు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పడంతో ప్రజలు ఇల్ల వద్దనే ఉండాలని వాగులు,వంకలు,కరెంటు స్తంభాల వద్దకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. అదేవిధంగా వర్షాల కారణంగా ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండడంతో అధికంగా దోమలు,ఈగలు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా పాత గోడలు ఉన్న ఇళ్లల్లో ఉండే వాళ్ళు జాగ్రత్తగా ఉండాలని,చిన్నపిల్లలను,వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రజలకు సూచించారు.

## సమాచారం ఇవ్వగానే వెంఠనే స్పందించ విద్యుత్ అధికారులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని 32వ వార్డు బంజారాహిల్స్ కాలనీ పరిధిలో శనివారం రాత్రి నుండి కురిన అకాల వర్షానికి ఆదివారం రోజు మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో గాలికి చెట్టుతో పాటూ కరెంట్ స్తంభం (పోలు) విరిగి అపసరల ప్రాంతంలో ఉన్న ఓ ఇంటి మీద పడిపోయింది. ప్రమాదవశాస్తూ ఎవరికీ ఏమి కాలేదు. వెంఠనే స్థానికులు ప్రభుత్వా విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగానే స్పందించి వెంఠనే ఏఈ సాయి కృష్ణ, స్థానిక లైన్ మన్ సురేందర్, సంఘటన స్థలానికి చేరుకుని వాటిని తీసి వేసి కొత్త స్తంభాన్ని వేయించి మళ్ళీ తిరిగి ఏదవిడిగా విద్యుత్ ను అందించారు.

# రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా...?

- **మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న పెద్ద గ్రామం**
- **రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించిన కంపచెట్లు**
- **ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు**
- **కంప చెట్లను తొలగించి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే, అధికారులను వేడుకుంటున్న ప్రయాణికులు**



వలిగొండ సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం)

రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు ఆక్రమించడంతో వాహనదారులకు, ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న సంఘటన వలిగొండ మండల కేంద్రం నుండి కూతవేటు దూరంలో ఉన్న వెల్వర్తి గ్రామానికి వెళ్లే రోడ్డులో కనిపిస్తుంది. ఈ రోడ్డు వెంట ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తుంది. నిత్యం ఈ రోడ్డు గుండా వెల్వర్తి, కేర్చిపల్లి, మొగిలిపాక, కదిరేనిగూడెం, నాంచారి పేట, ముత్తిరెడ్డి గూడెం, చాడ మరియు అరూర్ గ్రామస్తులు ప్రయాణిస్తుండడంతో రద్దీగా ఉంటుంది. అదేవిధంగా బస్సులు, పెద్ద పెద్ద వాహనాలు, స్కూల్ వ్యాన్లు, ఆటోలు, ట్రాక్టర్లు, టూ వీలర్ వాహనదారులు అనేకమంది మండల కేంద్రానికి వస్తూ పోతుంటారు. ఈ క్రమంలో బస్సు, లారీ వంటి పెద్ద వాహనాలు ఎదురుగా వచ్చినప్పుడు మరొక వాహనం వెళ్లడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కనీసం టూ వీలర్ పోయే పరిస్థితి కూడా కష్టంగా ఉందని, రాత్రి వేళలో అయితే ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించిన కంప చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.



ఈ రోడ్డు గుండా వివిధ గ్రామాల నుండి వాహనదారులు, ప్రయాణికులు ప్రతిరోజు మండల కేంద్రానికి వస్తుంటారు. ఈ కంప చెట్లు రోడ్డుకు అడ్డుగా ఉండటం వలన ఎదురుగా వచ్చే వాహనా లు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళలో ప్రయాణం చేయాలంటే భయంగా ఉంది. రోడ్డు వెంట ఉన్న కంప చెట్లను తొలగించి సమస్యను పరిష్కరించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని, సంబంధిత అధికారులను కోరుతున్నాను.

**-నాగిళ్ల యాదగిరి,వాహనదారుడు, వెల్వర్తి**

## అధికారులకు ఆదేశాలు, వరద ప్రాంతాల్లో పర్యటించిన బత్తుల

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయంలో భారీ వర్షాలు నేపథ్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ అర్ అధికారులతో సమీక్ష..నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలోనీ పరిస్థితులపై అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే..అన్ని శాఖలు అలెర్ట్ గా ఉండి..అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు..

మ్యాన్ హోల్,కరెంట్ తీగలు తెగిపడే ప్రమాదాల జరగకుండా చూడాలని అధికారులకు సూచన..ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం..పొంగే వాగులు,వంకల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి.. లోతట్టు ప్రాంత ప్రజలును అప్రమత్తం చేయాలి... ఎట్టి పరిస్థితుల్లో కరెంట్ తీయకూడదని అదేశాలు.. అనంతరం అధికారులతో కలసి మిర్యాలగూడ వరద ప్రాంతాలలో పర్యటించారు..వరద నీటిలో నడుస్తూ ప్రజలను పరామర్శించారు..పట్టణంలోని పలు ప్రాంతాలలో మోకాళ్ళ లోతు చేరిన వరద నీరు..ప్రజలు ఇళ్ల నుంచి బయటికి రాలేని పరిస్థితి..-ఇబ్బంది లేకుండా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం.

-72 గంటల పాటు అధికారులు సెలవులు పెట్టకుండా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచన చేసారు...

అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని రామ్ నగర్, షాబునగర్ , తాళ్ళగడ్డ గుండా ప్రవహించే ప్రధాన డ్రైనేజ్ కాలువాలో నీరు అధికమై కాలువ పరిధిలో ఉన్న ఇళ్లలోకి నీరు చేరడం జరిగింది.. గతంలో ఎన్ని వానలు వచ్చినా ఎన్నడూ లేని విధంగా విధుల్లోకి నీరు రావడానికి కారణం.. గతంలో స్మశాన వాటిక కాంట్రాక్టర్ స్మశాన వాటిక నిర్మాణంలో వేస్టేజ్ అంతా తీసుకొచ్చి కాలువలో డంపింగ్ చేయడం ద్వారా వరద నీరు ఆగిపోయి ఇండ్లల్లోకి వస్తున్నాయని , అధికారులు తెలియజేయడం జరిగింది.. తక్షణమే వాటిని పూర్తిగా శుభ్రం చేయించి వరదను తగ్గించే ప్రయత్నం చేయడం జరుగుతుంది అని అన్నారు..





## భువనగిరి,బీబీనగర్ చెరువుల ఆక్రమ నిర్మాణాలపై విచారించి వెంఠనే తొలగించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భువనగిరి పట్టణ మరియు మండల సమితి సమావేశం బొమ్మాయిపల్లిలో కామ్రేడ్ చింతల పెంటయ్య గారి అధ్యక్షతన జరిగినది

సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ...జిల్లాలో ప్రధానమైన చెరువులు, కుంటలు ఆక్రమణలు జరిగినాయని సంబంధిత నీటిపారుదల శాఖ డిపార్టుమెంటు వారు ఏ చెరువు ఎన్ని ఎకరాలు ఉన్నదో రీసర్వే చేసి హద్దులు ఖరారు చేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని భువనగిరి అలాగే బీబీనగర్ చెరువుల పైన కూడా స్థానిక ప్రజలు ఆక్రమణలపై ఫిర్యాదులు చేసినప్పటికిని పట్టింపు లేదని అన్నారు పట్టణాలలో నాళాలపై అక్రమ కట్టడాలను నిరోధించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా హైదరాబాద్ కే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఏర్పాటు చేసి చెరువులు కుంటలు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ సిపిఐ భువనగిరి మండల కార్యదర్శి మరిపెల్లి రాములు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య మండల కౌన్సిల్ సభ్యులు కోట శంకర్ చొప్పరి సత్తయ్య కడారి మల్లేష్ గుండెబోయిన స్వామి ఏదినూరి శంకర్ బర్రె ప్రసాద్ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు ప్రజలకు విజ్ఞప్తి

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం న్యూస్)



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు అందించే సహాయం.

భారీ వర్షాలు కారణంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేకంగా చిన్నారులు మరియు వృద్ధులను జాగ్రత్తగా చూసుకోవాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు విజ్ఞప్తి చేశారు.

అప్రమత్తత సూచనలు

1. లిదయచేసి బయటికి వెళ్లకండిలి: ప్రజలకు అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని సూచించారు. 2. లివృద్ధులు మరియు చిన్నారుల జాగ్రత్తలి: వయసు పైబడిన వారు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలని, వీరిని గమనించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపై ఉందని పేర్కొన్నారు. 3. లిభద్రతా సూచనలులి: తాత్కాలిక నిర్మాణాలు, పాడుబడ్డ భవనాలు వంటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

పిలుపులి:

బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు తక్షణం సహాయం అందించాలని, అప్రమత్తంగా ఉండి సహాయ చర్యల్లో పాల్గొనాలని నల్లమోతు భాస్కర రావు సూచించారు.

ముఖ్యాంశాలు:

- లిపౌరుల భద్రతలి: ప్రాధాన్యతగా తీసుకోవాలి.
- లిప్రభుత్వం మరియు పార్టీల బాధ్యతలి: వరద ప్రభావిత ప్రజల పట్ల చిత్తశుద్ధితో సేవలు అందించాలి.

# 6 గురి ప్రాణాలు కాపాడిన పోలీసు

**రెస్క్యూ ఆపరేషన్ చేసిన పోలీస్..**



సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పర్యవేక్షణలో రెస్క్యూ ఆపరేషన్..

నల్లబండగుడెం గ్రామ శివారు పాలేరు బ్యాక్ వాటర్ లో చిక్కుకున్న గుడివాడకు చెంది 6 గురు కూలీలు ముగ్గురు ఆడవారు, ఒక చిన్నాపాప, ఇద్దరు మగవాళ్ళను పోలీసు, కోదాడ మత్స్యకార్మికుల సహాయంతో సురక్షితంగా రక్షించారు. కూలీలు పని చేస్తున్న కోళ్ల ఫామ్ షేడ్ లోకి పాలేరు బ్యాక్ వాటర్ రావడంతో ప్రమాదంలో చిక్కుకుని పోలీసు వారి సహాయంతో సురక్షితంగా బయటపడ్డారు. ప్రాణభయంతో వనికి ప్రాణాలతో బయటపడ్డ కూలీలు పోలీసు వారికి, గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపినారు. వీరిని సురక్షిత ప్రాంతానికి తరలించడం జరిగినది.రెస్క్యూ ఆపరేషన్ లో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, %ఙ్రూ% శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ %జ×% రజిత రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, స్థానిక %ూ×% అనిల్, గ్రామస్తులు, కోదాడ మత్స్యకార్మిక సంఘం సభ్యులు వీరాస్వామి, గురుస్వామి, వేలాద్రిల పోలీసు సిబ్బంది ఉన్నారు.

# వనజీవి రామయ్య గారి స్ఫూర్తితో విత్తనాల లక్ష్యం పూర్తి



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం న్యూస్)

గాంధీనగర్ యువత ఆధ్వర్యంలో వనజీవి రామయ్య గారి స్ఫూర్తితో వేసవి లో లక్ష విత్తనాలు సేకరించిన యువత నేడు అవంతిపురం గుట్టపై సుమారు 10000 వేల, నేరేడు, పొగడ, తురుక ,వేప,చింత, క్యాషియో పెస్టులా విత్తనాలు చల్లడం పూర్తి చెయ్యడం జరిగింది.ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు భాగస్వాముల అవ్వాలని, కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికుడు ఏ.సందీప్ కుమార్. డి .శ్రీను, కె రమేష్. డి. సాయినాథ్, ఎస్.కె. రూహిద్, కె విష్ణు, వి రాజా, కె.సైదులు, వి రాజు పి. వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణం చేసి 30వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి నాయకులు



చౌటుప్పల్,సెప్టెంబర్1 (నిజంచెపుతాం):

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి29 సంవత్సరాలు పూర్తిచేసుకుని30 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో చంద్రబాబు నాయుడు పేరు మీద పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్,మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,మారగోని అశోక్ గౌడ్,చెరుకు అశోక్ గౌడ్,యాట వెంకటేశం,గోశిక పాండు,గోగినేని కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా కోలుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మీయ అభిమానులు పాదయాత్ర



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణా రెడ్డి గారు సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆయన అభిమాన ఆత్మీయ సోదరులు భువనగిరి పట్టణంలోని స్థానిక ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం వరకు 200 వందల మందితో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్ర ఎల్లమ్మ దేవాలయం నుంచి భువనగిరి పట్టణ నుండి పాత బస్టాండ్ సాయిబాబా దేవాలయం మీదుగా మస్ కుంట ఆంజనేయ స్వామి దేవాలయం మీదుగా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం వరకు కొనసాగుతుంది. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద జిట్టా బాలకృష్ణ రెడ్డి గారు త్వరగా కోలుకోవాలని మొక్కులు చెల్లించుకోవడం జరుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో తోటకూరి వెంకటేష్ యాదవ్,వల్లందాస్ ఆదినారాయణ,బెల్లి చంద్రశేఖర్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ జనగాం పాండు,నీల ఓం ప్రకాష్ గౌడ్,ఏవి కిరణ్,శ్రీనివాస్ రెడ్డి,చింతల లక్ష్మీనారాయణ,సత్తి రెడ్డి సోమవారం శంకర్, కస్తూరి పాండు, రత్నపురం శ్రీనివాస్ సిల్వేరు మధు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



చౌటుప్పల్,సెప్టెంబర్1 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ పట్టణంలోని ట్రినిటీ విద్య సంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ముందస్తుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కుటుంబాలను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కానుగుల నరసింహ,మున్సిపల్ చైర్మన్ దంపతులు వెన్ రెడ్డి రాజు-సంధ్య, మండల విద్యాధికారి నాగ వర్ధన్ రెడ్డి,ట్రినిటీ విద్య సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు,డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,గాంధీ గ్లోబల్ ట్రస్ట్ యానల ప్రభాకర్ సంయుక్తంగా నూట డెబ్బై యెనిమిది మంది ట్రినిటీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యా అధికారి కానుగుల నరసింహ మాట్లాడుతూ జాతి నిర్మాణంలో మొట్టమొదటి ముఖ్య పాత్ర ఉపాధ్యాయులదే అని,ఈ ఉపాధ్యాయులను సన్మానించడం నాకు గర్వ కారణమని,మనం శీలవంతమున, సంస్కారవంతమైన భావి భవిత పౌరులను సమాజానికి అందిస్తున్నామని, అందుకు మనం అందరం గర్వించాలని కోరుతున్నానని అన్నారు.మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ట్రినిటీ విద్యాలయలలో మాత్రమే సాధ్యమని, రాష్ట్రంలో ఎక్కడ ఇలాంటి కార్యక్రమాలు జరగ లేదని ప్రిన్సిపల్ ఉజ్జిని మంజులను అభినందించారు.

# కొలనుపాకలో కంఠమహేశ్వర స్వామికి బోనాల సమర్పణ



ఆలేరు సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో ఆదివారం నాడు గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామికి బోనాల పండుగ సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో డప్పు, చప్పులతో, డోలు వాయిద్యాలతో,శివసత్తుల పూనకాలతో మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తాటి వనంలోని కంఠమహేశ్వర స్వామి ఆలయం వద్దకు వెళ్లి బోనాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో దూడల రమాదేవి,ఉమా,రాధా భారతమ్మ,స్రవంతి,నే ంవతి తదితరులున్నారు.

# మూసికి బదులుగా గోదావరి జలాలు ఇవ్వండి



మూసి నీరుతో రోగాల బారిన పడుతున్న ప్రజలు, ప్రాణాలు కోల్పోతున్న, పశువులు

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జాహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)

విషపూరితమైన మూసి నీరుతో,ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, పశు పక్షాదులు,ప్రాణాలు కోల్పోతున్నాయని, మూసి నీరుకు బదులుగా గోదావరి నీళ్లు అందించాలని,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.జాహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మోత్కూర్ మండలం,పాలడుగు గ్రామ,సిపిఎం పార్టీ 10వ మహాసభ దడిపల్లి ప్రభాకర్ అధ్యక్షతన జరిగింది. ఆ మహాసభకు ముఖ్య అతిధిగా హాజరై, ఆయన మాట్లాడుతూ...ముసినీరు పరిశ్రమల కాలుస్యం,వ్యర్థలు కలిసి,విషపురితంగా మారాయని,ఆ నీటితో పండించిన పంటల కూడ, విషపురితంగా మారి, ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, అన్నారు.వాటికి బదులుగా బస్వాపురం ప్రాజెక్ట్ ద్వారా వలిగొండ చెర్వును మినీ రిజర్వాయర్ గా చేసి, వెల్వర్తి,పల్లెర్ల,కూరేళ్ళ, మీదుగా పాలడుగు చెర్వులోకి గోదావరి నీటిని ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం నిధులు కేటాంచకుండా,సమీక్షా సమావేశాలతో ప్రజలను మభ్యపెడుతుందని,గత ఇరవై ఏండ్లుగా పాలకులు బునాదిగానీ కాల్వ పూర్తి చేయడంలో విఫలం అయ్యారని విమర్శించ్చారు. ఈ ప్రభుత్వం కూడ మాటలే తప్పు, చేతలులేవని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విధులు కేటాంచి, ఎప్పటికి పూర్తి చేస్తుందొ, ప్రకటన చెయ్యాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేషం,జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ కొంపల్లి ముత్తమ్మ,పిట్టల చంద్రయ్య,వెండి యాదగిరి,కొంపల్లి గంగయ్య,దడిపల్లి సైదులు,మాదవి, నవనీత,కవిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 01(నిజం చెపుతాం)

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి దివ్య ఆశీస్సులతో... భువనగిరి మండల పరిధిలోని హనుమపురం గ్రామంలో శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఉత్సవ నిర్వాహకుడు బుచ్చిబాబు మాట్లాడుతూ... ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత చెప్పిన తర్వాత ఆయన గొప్పవాడని తెలిసి కొంతమంది జ్ఞానులు ఆయన పుట్టిన దినాన్ని ఉత్సవంగా నిర్వహించేవారు. దేశములో మొట్ట మొదటి వీధి ఉత్సవం శ్రీ కృష్ణాష్టమి అని తెలియవలెను అని తెలిపారు. కలియుగం మొదట్లో ఎంతో గొప్పగా చేసుకునే కృష్ణాష్టమి పండుగ ఊరేగింపుకి పూర్వ వైభవం రావడానికి స్వామివారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామస్తులు కొబ్బరికాయలతో, పూలతో స్వామివారికి స్వాగతం పలికారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి భువనగిరి శాఖ అధ్యక్షుడు దేవేంద్ర, మరియు గ్రామస్తులు బాలమ్మ,వెంకయ్య, రాము,రాజశేఖర్, నారాయణ,లక్ష్మయ్య, కొండల్, మహేష్,జీవన్ , భాను,సాయి,జయమ్మ, శిరీష,శివ,బాలాజీ పాల్గొన్నారు.

# ముత్యాలమ్మకు మొక్కులు సమర్పించుకున్న ఎమ్మెల్యే బత్తుల

మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 1 (నిజం చెపుతాం న్యూస్)

చల్లని తల్లి శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి శ్రావణమాసం ఆఖరి ఆదివారం రోజున భక్తజన కోటి వేలది మంది భక్తులు రావడం జరిగింది అమ్మ వారికి బోనం చీరలు కోళ్లు కొబ్బరికాయ పసుపు కుంకుమ పూజా ద్రవ్యాలతో అమ్మవారిని కొలుచుకోవడం జరిగింది భక్తులకు కమిటీ అధ్యక్షులు కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ మిర్యాలగూడ శాసనసభ్యులు గౌరవనీయులు భత్తుల లక్ష్మారెడ్డి గారు విచ్చేయడం జరిగింది వారికి అమ్మవారి దర్శనం చేయించి తీర్థ ప్రసాద వితరణ గావించి గుడి నిర్మాణం గురించి వివరించగా అద్భుతంగా నిర్మిస్తున్న కమిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అకుంఠిత దీక్షతో విరామం లేకుండా నిర్మాణం చేస్తున్న కమిటీ వారికి ప్రత్యేక ప్రశంసలు తెలియజేశారు అదేవిధంగా దాతలు ముందుకు రావాలి అని మరి అదేవిధంగా ఇచ్చిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలియజేసే విధంగా మాట్లాడడం జరిగింది మా కమిటీ వారు భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసి తీర్థ ప్రసాద వితరణ కూడా వైభవంగా నిర్వహించడం జరిగింది కావున మిర్యాలగూడ భక్తజన కోటి తప్పనిసరిగా అమ్మని కొలసి గుడి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరడం జరిగింది మరి ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మెరుగు రోశయ్య గారు మాజీ వైస్ చైర్మన్ బంటు సైదులు గారు సింగిల్ విండో చైర్మన్ బంటు శ్రీనివాస్ గారు కోల రామస్వామి బంటు వెంకటేశ్వర్లు కొంక వెంకన్న నక్క శేఖర్ కోల రాంబాబు బంటు లక్ష్మీనారాయణ లింగంపల్లి మట్టయ్య కోల రవి కొంకా శ్రీనివాసు పర్సనబోయిన శ్రీనివాస్ నక్క బిక్షం కోలా శ్రీనివాసు అవతారపు మురళి పతాని సైదులు దుండిగలా ప్రసాదు దుండిగాల తిరుమల అవధారపు ఈదయ బంటు రమేష్ కొంక దుర్గయ్య నక్క మట్టయ్య బి సోములు తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లి వాగును పరిశీలించిన బీసీ నేత జూకంటి ప్రవీణ్



**ప్రమాదకరంగా ఉన్న లో లెవెల్ వంతెనలను హై లెవెల్ వంతెనలుగా నిర్మించాలి**

రాజాపేట,సెప్టెంబర్1(నిజం చెపుతాం)

రాజాపేట మండలంలో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల పరిధిలోని పారుపల్లి వాగులో నీటి ప్రవాహం పెరగడంతో ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక రైతులతో కలిసి వాగును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల నీటి ప్రవాహం పెరిగి వాగుపై తాత్కాలికంగా ఏర్పాటుచేసిన మరమ్మత్తులు తొలగి పోయే ప్రమాదం పొంచి ఉందన్నారు. ఈ వాగు పై 12 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతామని గత ప్రభుత్వం శిలాఫలకం వేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టకపోవడం మూలంగా రైతాంగం, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వమన్నా వేగవంతంగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అతి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ , ప్రభుత్వ యంత్రాంగం హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో రైతులు, ప్రజలు అత్యవసర పరిస్థితిలోనే బయటకు రావాలని సూచించారు. భారీ వర్షాలకు కూలిపోయిన ఇండ్లకు, మరియు నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వాగును సందర్శించిన వారిలో బిసి యువజన సంఘం నేత కడారు విజయ్ కుమార్, స్థానిక రైతులు జూకంటి సిద్ధులు, నరసయ్య, మల్లయ్య, పుల్లయ్య, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకాల వర్షాల కారణంగా నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి



నెమ్మాది వెంకటేశ్వర్లు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులులి

పెన్ పహాడ్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం:

బంగాళ ఖాతంలో ఏర్పడిన వాయు గుండం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన ప్రజలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు...ఆదివారం నాడు భక్తల్లాపురాం లో వర్దలకు నష్టపోయినా పొలాలను పరిశీలించి అయన మాట్లాడుతూ ఇప్పటికే నాట్లు వేసిన చెరువు కింది భూములు మునిగిపోయాయని దీంతో పేద రైతులు తీవ్రంగా నష్టోతున్నారని అయన అవేదన వ్యక్తం చేశారు...ఇప్పటికే మండలం లో పలుగ్రామాల అంతర్గత రోడ్లు వర్షం తాకిడి కి కొట్టుకు పోయాయని రాక పోకలకు అంతరాయం ఏర్పడిందని భక్తాళ్ళ పురం గ్రామం నుండి తిరుమలగిరి వెళ్ళే మార్గంలో డొలకలకుంట రోడ్డు దగ్గర బిడ్జి నిర్మాణం, తిరుమలగిరి దగ్గర రోడ్డు డ్యాం నిర్మించాలని రంగయ్య గూడెం చెర్వు అలుగు నుండీ వరద ఉధృతి రాక పోకలకు ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని నెమ్మాది అవేదన వ్యక్తం చేశారు...వరదలకు కొట్టక పోయిన పొలాలకు ఎకరానికి 25వేలు రూపాయలు, కూలిపోయిన ఇండ్లకు 10 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, తిరుమల గిరి నుండీ నూర్జహాన్ పేట వరకు బీటి రోడ్డు వేసి 15 సవంత్సరాలు కావస్తున్నదని దీంతో రోడ్డు మొత్తము గుంటలమయమైందని ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే రోడ్డు వెడల్పు చేసి అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు...

గ్రామ ప్రజలు నెమ్మాది అడివయ్య, వీరయ్య గోపాల్ దాస్ శ్రీరాములు, పసుపులేటి రమేష్, ఇరుగు రమేష్, గోపాల్ దాస్ వెంకన్న, నెమ్మాదిగోపాల్, సైదులు, ఇరుగు జానయ్య, కిరణ్, బోడయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సర్కిల్ పోస్టల్ శాఖ హైదరాబాద్ ఆర్.పి.ఎల్. ఐ. డి. ఇ. అవార్డు



చివేముల మండలం సెప్టెంబర్ 1 నిజం చెపుతాం

సూర్యాపేట హెడ్ పోస్ట్ మాస్టర్ శ్రీ బొజ్జ సునీల్ కుమార్ కు ఘన సన్మానంబిషప్ దుర్గం ప్రభాకర్సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాసీంపేట, 4 వ వార్డు, సూర్యాపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో 2023-2024 సంవత్సరానికి ఆర్ పి ఎల్ ఐ డి ఇ విభాగం లో ప్రధమ స్థానం పోస్టల్ శాఖ తెలంగాణ సర్కిల్ లోని సూర్యాపేట ప్రధాన కార్యాలయం మేనేజర్ శ్రీ బొజ్జ సునీల్ కుమార్ ను తన భార్య బొజ్జ భాగ్యమ్మను శాలువాతిలో ఘనంగా సత్కరించారు. ముఖ్య ప్రసంగికులుగా రాజ్ కిరణ్ మెరిపో 'ది లైట్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ -హైదరాబాద్", డైరెక్టర్ రేమా బైబిల్ ట్రైనింగ్ కాలేజ్ క్యాంపాస్ హైదరాబాద్,పోస్టల్ యస్. పి వడ్లమూడి వెంకటేశ్వర్లు సూర్యాపేట డివిజన్,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ కొమ్ము హెూసన్నా, పాస్టర్ మోజెస్, సుధాకర్, సురేష్, రాజు, వెంకన్న, శేఖర్, యేసుపాదం, కళింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లు**



నిజం చెప్తాం-పెన్ పహాడ్, సెప్టెంబర్ 1:

మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఓ జంజనాల వెంకటేశ్వర్లు అన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఇంచార్జి ఎమ్మార్వో ధరావత్ లాలునాయక్, ఎస్ఐ పెరిక రవీందర్ తో కలిసి మండలంలోని అన్నారం, దోసపహాడ్, అనంతారం, అనాజిపురం గ్రామాలను పరిశీలించి వర్ష బీభత్సాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా రోడ్డుకి అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. దోసపహాడ్ గ్రామంలోని నాగార్జున సాగర్, మూసి కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమయ్య, వేణు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెస్ పోటీలలో పాల్గొని నైపుణ్యం సాధించాలి

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు విజయవంతం

విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్

భారతదేశంలో పురాతన కాలం నుండి ప్రాచుర్యం పొందిన చెస్ పోటీలలో నేటి తరం బాలబాలికలు నైపుణ్యం సాధించాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ - 9,11, 15 బాల బాలికలకు నిర్వహించిన చెస్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం ఆట విద్యార్థులలో మేధా శక్తిని పెంపొందిస్తుందన్నారు. చెస్ క్రీడాకారులను ప్రోత్స హించి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని చెస్ లో రాణించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. పోటీలలో అండర్ 15 బాలుర విభాగంలో మొదటి బహుమతి



కె.అనిరుధ్ రాజు, రెండవ బహుమతి సాయి కమల్, మూడవ బహుమతి దీక్షిత్, బాలికలలో మొదటి బహుమతి రమ్య, రెండవ బహుమతి కుషాలి గెలుపొం దారు. అండర్ 11 బాలుర విభాగంలో మొదటి బహు మతి రక్షిత్, రెండవ బహుమతి కుషి కృష్ణ, మూడవ బహు మతి దక్షిత్ గెలుపొందారు.

బాలికల విభాగంలో మొదటి బహుమతి సహస్ర, రెండవ బహుమతి సాన్వి గెలుపొం దారు. అండర్ 9 బాలికల విభాగంలో మొదటి బహుమతి హయగ్రీవ మారుతి, రెండవ బహుమతి సాయి వర్షిత్ గెలుపొందారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి సాయి కార్తీక, రెండవ బహుమతి భవిష్య గెలుపొందారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు షిల్డు లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, గండూరి శ్రీధర్, లింగారెడ్డి, మేడ సాయికుమార్, ఆర్బిటర్ జానయ్య, భిక్షం, అనిల్ తదితరులు ఉన్నారు.

## వరద సహాయక చర్యలు ముమ్మరం చేశాం

- రాత్రంతా నిద్రహారాలు లేకుండా అధికార యంత్రంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చాం-
- మరో రెండు రోజులు వర్ష ప్రభావం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-
- అక్రమ కట్టడాలు వాగులు ఆక్రమించడం వల్లే ఈ దుస్థితి-
- కోడ్రాను స్వాగతిస్తా -
- రేపు మంత్రి ఉత్తమ్ వరద ప్రాంతాల సందర్శనకు రాక
- కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల-



కోదాడ, సెప్టెంబర్ 1(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన వరద బీభత్సాన్ని అడ్డుకునేం దుకు అన్ని రకాలుగా సహాయక చర్యలను ముమ్మరం చేశామని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో నందు కమిషనర్ రమాదేవి తో కలిసి ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిన్న రాత్రి 7 గంటల నుండి పట్టణంలో పలు వార్డులతో పాటు ప్రధాన రహదారిపై వరదనీటి ఉధృతిని తగ్గించేందుకు మున్సిపల్ సిబ్బంది పోలీస్ యంత్రాంగం రాత్రి నిద్రాహారా లు మాని సహాయక చర్యలకు తీవ్రంగా కృషి చేశామ న్నారు. వరద నీరు ఇళ్లలోకి రాకుండా జెసిబిలు అన్నింటిని సమకూర్చి డివైడర్ల వద్ద వరద నీరు వెళ్లకుండా ఉండే డివైడర్లను జెసిబిల ద్వారా తొలగించి నీరు సాఫీగా వెళ్లేందుకు కృషి చేశామన్నారు. వరద కారణంగా ఎంత చెప్తున్నా వినకుండా ఇద్దరు వ్యక్తులు నీటిలో పడి చనిపో వడం ఎంతో బాధాకరం అన్నారు. ప్రజలందరూ అత్యవసరమైతే తప్పఇంటి నుంచి బయటకు రావద్దు అన్నారు. వరద బాధితులకు పునరావాసం కోసం పట్టణంలో టిటిడి కళ్యాణమండపం, గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్, బాలుర ఉన్నత పాఠశాల సిసి రెడ్డి పాఠశాలలో పునరావాసం కేంద్రాలుగా సిద్ధం చేశా మని ఆహారం అన్ని సౌకర్యాలు కల్పించామని ఎవరికి ఇబ్బంది ఉన్నా కేంద్రాలకు రావచ్చు అని పిలుపునిచ్చారు. అక్రమ కట్టడాల వల్లే వరద బీభత్సం జరిగిందని ప్రభుత్వ భూములను, వాగులను, వంకలను, చెరువులను కాపాడేందుకు కొడ్రా ను స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

రేపు సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉదయం 8 గంటలకు కోదాడలో ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించేందుకు హాజరవుతున్నట్లు తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు పరిస్థితిని అదుపులోకి తెచ్చామని ప్రజల కు పూర్తిగా అండగా ఉంటామని ఆమె వెల్లడించా రు. అత్య వసర సమయంలో తన నంబర్ గాని హెల్ప్ లైన్ నెంబర్ గాని సంప్రదించాలని కోరారు.



## వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్

**భారీ వర్షాలు దృష్ట ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.**

సూర్యాపేట్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

భారీ వర్షాల కారణంగా చెరువులు వాగులు నిండుకొని రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి, వరదల వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బంది వున్న ప్రదేశాలు కోదాడ డివిజన్ పరిధిలో నడిగూడెం కోదాడ రూరల్ పరిధి జాతీయ రహదారిపై నల్లబండగూడెం వద్ద వరద పరిస్థితులు పరిశీలించారు.

ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యలు విస్తృతంగా చేపట్టాము అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అధికారులకు సూచించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అత్యవసర సమయాల్లో డయల్ 100 కు, స్థానిక పోలీసులకు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ 8712686026 ఫోన్ చేసి పోలీసు సాయాన్ని పొందవచ్చు అని అధికారులు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, కోదాడ రూరల్ ఇన్స్పెక్టర్ రజిత, మునగాల %జ×% రామకృష్ణా, ఉన్నారు.

## అనంతారం గ్రామం లో ఘనంగా బోనాల పండుగ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 నిజం చెపుతాం న్యూస్

పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామం లో ఆదివారం ముత్యాలమ్మ అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థలకు సెలవు: కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నా నేపథ్యంలో సూర్యపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పట్టణంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)1- సెప్టెంబర్

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో తుఫాను ప్రభావ లోతట్టు ప్రాంతాలను శనివారం మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్ బాబు పరిశీలించారు. స్థానిక 7, 14,25,21 వార్డుల్లో పర్యటించి అంతర్గత రోడ్లపై నిలిచిపోయిన నీటిని మోటార్ల ద్వారా తొలగించాలని అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావం కొనసాగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణ ప్రాంతంలో ఏదైనా విపత్తు సంభవిస్తే 08643 247737 కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని తెలిపారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బందితోపాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ధూళిపాళ్లను కలిసిన మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)1- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆదివారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలను చర్చించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, త్రాగునీరు సమస్యలు రాకుండా ప్రజలకు మెరుగైన సేవ చేయాలని ఎమ్మెల్యే కమిషనర్ రమేష్ బాబుకు సూచించారు. పట్టణ అభివృద్ధికి తన వంతు సహకారంఅందిస్తానని ఎమ్మెల్యే ధూళిపాళ్ల కమిషనర్ రమేష్ బాబుకు హామీ ఇచ్చారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీ తోటమ్మ తల్లికి సారె..సమర్పణం



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)1- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధ శ్రీ తోటమ్మ తల్లికి ఆదివారం తెలగపాలెం శ్రీరామమందిరం కమిటీ సభ్యులు, భక్తులు అంగరంగ వైభవంగా మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో ,భక్తి శ్రద్ధలతో సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఉదయం 8గంట ల కు అమ్మవారికి సారె, నైవేద్యం పసుపు కుంకుమలు, సుగంధ ద్రవ్యాలు తీసుకొని ఊరేగింపుగా అమ్మ వారికి సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మ వారికి పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కోలాట ప్రదర్శన, అమ్మవారి వివిధ అలంకరణ వేషధారణతో నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నాయి.

# పలు కుటుంబాలను పరామర్శించిన వైసీపీ నేత అంబటి...



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)1- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దక్కుమళ్ళ రవి మాతృమూర్తి దక్కుమళ్ళ జయలత, షేక్ షాన్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గం వైఎస్ ఆర్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆదివారం పార్టీ నాయ కులతో కలిసి వారి గృహాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మాతృమూర్తిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ ఎన్. రూట్ రాణి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, వైసీపీ శ్రేణులు వెంట ఉన్నారు.

# వీఆర్ కు గుంటూరు పట్టాభిపురం సిఐ..



నిజం న్యూస్ (గుంటూరు)1- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,రియల్ ఎస్టేట్ వ్యాపా రం కోసం భూమిని అమ్మ లేదన్న కారణంతో ఓ కుటుంబం పై దాడికి దిగిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే భర్త... బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో కేసు నమోదు చేయాలని ఆదేశించిన న్యాయస్థానం... న్యాయస్థానం ఆదేశాలతో శాసనసభ్యురాలు భర్తపై కేసు నమోదు చేసిన గుంటూరు నగరంలోని పట్టాభిపురం పోలీసులు ...ఈ వ్యవహారంలో బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసులు బాధితుల పట్ల ఆలస్యంగా వ్యవహరించారని కారణముతో పట్టాభిపురం సిఐని విఆర్ కు పంపినట్లు సమాచారం..ఇప్పటికే ఈ వ్యవహారం అంతా గుంటూరు నగరంలో హాట్ టాపిక్ గా మారింది.

# వరద తాకిడి ప్రాంతాల్లో సహాయక చర్యల్లో జిల్లా పోలీసులు.

సూర్యాపేట్ ప్రతినిధి 1 సెప్టెంబర్ నిజం చెపుతా%శీ% న్యూస్

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల అదృష్ట జిల్లాలో పలు పట్టణాలు గ్రామాలు జలమయమయ్యాయి, చాలా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి కాలనీలు నివాసాలు నీటితో నిండి ఉండగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అప్రతమై లోతట్టు ప్రాంతాలనుంది నీటిని వదిలిస్తున్నారు. గత రెండు రోజులుగా జిల్లాలోని అన్ని ముఖ్య పట్టణాలలో పోలీసు సహాయక చర్యలను విస్తృతం చేశారు. క్లిష్ట పరిస్థితుల దృష్ట ప్రజలందరూ బయటికి రావద్దని దూర ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తుంది. సెల్ఫీ లాంటి దిగడం వరద ప్రాంతాలకు వెళ్లడం చాలా ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. జిల్లా యంత్రాంగం తో కలిసి జిల్లా పోలీస్ శాఖ సహాయక చర్యలు కొనసాగిస్తుంది. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు, స్థానిక పోలీసులకు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ కంట్రోల్ రూమ్ 8712686026 ఫోన్ చేసి పోలీసు సాయాన్ని పొందవచ్చు అని అధికారులు తెలుపుతున్నారు.

# తుంగతుర్తిలో... అకాల వర్షంతో అతలాకుతలం..

- **కేశవపురం సంగం, కోడూరు, బంధాల వద్ద ఉధృతంగా వర్షపునీరు.. రాకపోకలు పూర్తిగా బంద్.**
- **అప్రమత్తంగా ప్రజలు ఉండాలన్న అధికారులు.**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 1 నిజం చెపుతాం

గడిచిన 24 గంటలుగా కురుస్తున్న భారీ వర్షంతో తుంగతుర్తి నియోజకవర్గం లోని మోత్కూరు, అడ్డగోడూరు, తిరుమల గిరి తుంగతుర్తి మద్దిరాల, నాగారం, జాజిరెడ్డిగూడెం నూతనకల్ శాలిగౌరారం మండలాల్లో వర్షపు నీరుతో స్థానికంగా ఉన్న కుంటలు, చెరువులు పూర్తిగా నిండిపోయి అలుగులు పోస్తూ, వేల ఎకరాలు పంట పైరు పూర్తిగా జలమయంతో నిండిపోయింది. తుంగతుర్తి మండలంలో వెలుగు పల్లి వద్ద కేశవపురం బంధం, సంగం వద్ద బంధం, కోడూరు బంధాలు, తుంగతుర్తి పెద్ద చెరువు రావులపల్లి మానాపురం తూర్పు గూడెం వెంపటి చెరువులు పూర్తిగా నిండి చెరువు కట్ట నుంచి వరద ప్రవహిస్తుంది. కొన్ని చెరువుల కట్టలు ఎప్పుడు తెగిపోతాయి అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారులు పూర్తిగా జలమయం కావడంతో రాకపోకలకు పూర్తిగా ఇబ్బందిగా మారింది. కొన్ని చెరువుల వద్ద ఏర్పడిన గండ్లను జెసిబి సాయంతో అధికారులు మట్టితో పూరిస్తున్నారు. రానున్న48 గంటలు వాహనదారులు, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు కోరారు.

# సూర్యాపేట జిల్లా పోలీసు ముఖ్య హెచ్చరిక..

ఖమ్మం, విజయవాడ వెళ్ళే హైవే లపై ప్రవహిస్తున్న వర్షం నీరు.

బిప్రయాణం వాయిదా వేసుకోవాలని.

సూర్యాపేట ప్రతినిధి 01 సెప్టెంబర్ నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట మీదుగా విజయవాడ కు, ఖమ్మం కు వెళ్ళే వారు ప్రయాణం వాయిదా వేసుకోవాలి.

సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఆంధ్రాలో చిల్లకల్లు, నందిగామ వద్ద జాతీయరహదారి 65 పై నీరు ప్రవహిస్తున్నది, అలాగే సూర్యాపేట నుండి ఖమ్మం వెళ్ళే మార్గంలో నాయకినిగూడెం వద్ద రోడ్డుపై పాలేరు వాగు వృద్ధితిగా ప్రవహిస్తుంది. కావున రక్షణ చర్యల్లో భాగంగా ఈమార్గంలో వాహనాలు నిలిపివేయడం జరిగినదని, సూర్యాపేట మీదుగా విజయవాడ కు వెళ్ళే వారు, ఖమ్మం కు వెళ్ళేవారు ప్రయాణం వాయిదా వేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ తెలిపినారు.

# నోముల వెంకటయ్య నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట ప్రతినిధి1 సెప్టెంబర్ నిజం చెబుతా%శీ% న్యూస్

ఈరోజు రామారం గ్రామ వాసి కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యాపేట పట్టణం 26 వార్డులో నోముల వెంకటయ్య నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గట్టు శ్రీనివాస్ షఫీ ఇతరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ ఆరవ తారీకు వాయిదా...

సూర్యాపేట్ ప్రతినిధి సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



గత రెండు రోజులుగా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం రేపు సెప్టెంబర్-2వ తేదీన జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయం ముందు అధిక ధరలకు వ్యతిరేకంగా నిర్వహించ తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని సెప్టెంబరు 6 వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు ప్రత్యేకంగా పట్టణ, మండల కార్యదర్శులు ఈ మార్పును గమనించి 6వ తేదీకి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

# బీభత్సం సృష్టించిన వరుణుడు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి 1 సెప్టెంబర్ నిజం చెపుతాం న్యూస్

చెన్నై పాలెం లో నీట మునిగిన పంట పొలాలు

చెన్నై పాలెం నుండి అలింగాపురం ఆర్ అండ్ బి రహదారి కి గండి

మఠంపల్లి మండల వ్యాప్తంగా వర్షం బీభత్సం సృష్టించింది ముఖ్యంగా చెన్నై పాలెం గ్రామం లో వేములూరు వాగు వరద ఉధృతి పెరిగి సుమారు 250 ఎకరాలలో వరి మట్టి మేటలు వేసి,పూర్తిగా కొట్టుకొని పోయినాయి.విద్యుత్ స్తంభాలు, రైతుల మోటర్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. చెన్నై పాలెం నుండి అలింగపురం పోయే రహదారి తెగి రోడ్డుపై నుంచి వరద నీరు ప్రవహించి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెగిన రోడ్డును పూడ్చాలని అక్కడి గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రభుత్వం అత్యవసర సేవలు అందించాలి: మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు..



నల్గొండ జిల్లా సెప్టెంబర్ 1 నిజం చెపుతాం న్యూస్

రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో అత్యవసర సేవలు అందించేందుకు ప్రభుత్వం బృందాలు ఏర్పాటు చేయాలని మాజీమంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు

కోరారు..నల్గొండ జిల్లా దేవరకొండలో పార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడారు. పూర్తిగా నిండిన చెరువులు తెగకుండా ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులకు సెలవులు రద్దు చేసి 24గంటలు అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. %దీ=కా% పార్టీ శ్రేణులు ఆపదలో ఉన్నవారికి సాయంగా ఉండాలన్నారు.

# వర్షాలకు ఉన్న ఇల్లు కూలింది ఇప్పుడన్నా ఇవ్వండి సారు ఇల్లు



పెన్ పహాడ్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం:

వర్షాలకు ఉన్న ఇల్లు కూలింది ఇప్పుడన్నా ఇవ్వండి సారు ఒక నిరుపేద కుటుంబం ఆవేదన నిరుపేద కుటుంబానికి గత ప్రభుత్వం ఇల్లు ఇస్తుందని ఆశతో ఎదురు చూసి అలసిపోయినాడు ఇప్పుడు ఉన్న పాలకులు ఇస్తారు అనే ఆశతో ఎదురు చూస్తూ ఉన్న తరుణంలో ఒక్కసారిగా గుండె బరువైంది వివరాలలోకి వెళితే అతి పేద కుటుంబం అయిన అనంతారం గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్వర్లు కొన్ని ఏళ్ళ కింద నిర్మాణం చేసుకున్న మట్టి గోడల పూరి గుడిసెలో తన భార్య ఇద్దరు పిల్లలు అతని అక్క పూరిగుడిసెలో నివాసం ఉంటున్నారు భారీగా కురుస్తున్న వర్షాలకు శనివారం రాత్రి తెల్లవారుజామున కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా నాలుగు గంటలకు గుండెలు అలికేలా మట్టి గోడలు కూలిపోయినది పెద్ద శబ్దం రావడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులందరూ మేల్కొని బయటికి వెళ్ళినారు ఆ నిరుపేద కుటుంబం తెల్లవారుజామున కురుస్తున్న వర్షం లో రోడ్డున పడినది వర్షంలో ఆరుబయట నిలుసున్నారు పెద్ద పెను ప్రమాదం తప్పడంతో వారు గ్రామ ప్రజల ముందు బోరున విలపించినారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పూరి గుడిసెలో నివాసం ఉంటున్న ఈ కుటుంబానికి సహాయ సహకారాలు అందించి ప్రభుత్వ ఇల్లు నిర్మించాలని కుటుంబ సభ్యులు ప్రజాపాలకులను ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు...

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తాసిల్దార్ లాలూ నాయక్

పెన్ పహాడ్ సెప్టెంబర్ 1 నిజం చెపుతాం:



భారీ వర్షాలకు ప్రజలు ముసి ఒడ్డున ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పెన్ పహాడ్ తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసికి భారీ ఎత్తున నీటి ప్రభావం వస్తున్నందున ముసి ఎమ్మటి ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ సమయంలో అయినా ఎలాంటి ప్రమాదం తలెత్తినా క్షణాల్లో అక్కడికి చేరుకునే విధంగా ప్రభుత్వ అధికారులు మరియు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా నిరంతరం పోలీస్ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని సూచించారు. డయల్ 100కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. పొలాల్లో విద్యుత్ మోటర్ల వద్ద రైతులు జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలు, వైర్లను చేతులతో తాకవద్దన్నారు. అదేవిధంగా గ్రామాలలో పాత ఇల్లు,గోడలు కూలి ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంటది కావున వాటికి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు మత్తడి దుంకే అవకాశం ఉన్నందున వాటి వద్దకు వెళ్లవద్దన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామస్వామి , అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)1- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో హనుమత్ సీతా లక్ష్మణ గణపతి సుబ్రహ్మణ్య సహిత శ్రీరామచంద్రమూర్తి, అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ%శీ% ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.గోపూజ నిత్య విధి గర్త న్యాసము, రత్నం న్యాసము, యంత్రబింబ ప్రతిష్ట అష్ట బంధనము కళాభ్యాసము దర్శన ద్రవ్యము పూర్ణాహుతి కుంభాభిషేకము మహాదాసి శాంతి కళ్యాణము కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వడ్లమూడి సంగమేశ్వర దీక్షితులు ఆధ్వర్యంలో జరిగింది. ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నీట మునిగిన పొన్నూరులోని డివిసి కాలనీ..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)1= సెప్టెంబర్

గుంటూరు జిల్లా,భారీ వర్షాలకు పొన్నూరు పట్టణంలోని ఏడో వార్డు డివిసి కాలనీ నీట మునిగింది. కాలనీ పక్కన మురుగు తుంగభద్ర డ్రెయిన్ పొంగిపొర్లి కాలనీలో నీరు చేరటంతో ప్రజలు రెండు రోజుల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నీరు తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. తుంగభద్ర డ్రెయిన్ కట్టలు ఆక్రమణలకు గురికావడంతో ప్రతిసారి డివిసి కాలనీ ముంపుకు గురికావడం పరిపాటిగా మారింది.

## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)1- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదివారం భారీ వర్షాలకు నీట మునిగిన పలు గ్రామాలలోని పంట పొలాలను పరిశీలించారు. మాచవరం, ములుకుదురు, గోళ్లమూడిపాడు, మునిపల్లె, పీటీ పర్రు, వెల్లలూరు గ్రామాలలోని పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండల పరిధిలో ఎన్ని హెక్టార్లలో పంట పొలాలు నీట మునిగాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనాలు వేయాలని సూచించారు. రైతులను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## వర్షాలకు నేల కూలిన భారీ వృక్షం



ఏలూరు ఆగస్టు 31 నిజం పత్రిక ప్రతినిధి:ఏలూరు జిల్లా పెదపాడు మండలం కొత్తూరు గ్రామం వద్ద రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా నేలకు ఒరిగింది. దీంతో పెదపాడు ఏలూరు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఉదయం కాలేజీలకు, వివిధ ఆఫీసులకు వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు రోడ్డుకు అడ్డుగా పడి ఉన్న చెట్టును తొలగించి రాకపోకలు పునరుద్ధరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శిథిలావస్థకు చేరిన ఎస్సీ బాలుర వసతి గృహం

- **తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ పక్షాన డిమాండ్**



నిజం న్యూస్ సెప్టెంబర్1. (ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం పట్టణంలోని మార్కాపురం రోడ్డులోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఎస్సీ వన్ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరింది.ఇటీవల రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి విద్యార్థులను శనివారం రాత్రి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆడిటోరియంలో రాత్రి ఉంచారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వినయ్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు చేదురి అశోక్ మాదిగ వారి బృందంతో వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో వారు మాట్లాడి వాళ్ళు ఎదుర్కొంటున్న టువంటి సమస్యను అడిగి తెలుసుకురు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి శిథిలావస్థకు చేరిన ఈ బాలుర వసతి గృహాన్ని ఎన్ని ప్రభుత్వాలు మారినా పట్టించుకున్న పరిస్థితి కనపడలేదు. అదేవిధంగా ఈ వెనుకబడిన కులమైన ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రులు వలస కూలీలకు వెళ్తూ మా పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఎంతో ధైర్యంతో వసతి గృహంలో వదిలిపెట్టి ధైర్యంగా వారి పనులకు వెళ్లడం జరుగుతుంది. కానీ వసతి గృహం పరిస్థితి చూస్తే సరైన సౌకర్యాలు లేక శిథిలావస్థమైన భవనాలను చూసి ఇక్కడ ఏమాత్రం రక్షణ కలిగించే పరిస్థితులు ఏమాత్రం కనిపించడం లేదు.

గత ప్రభుత్వంలో నాడు నేడు అనే కార్యక్రమం కింద కొన్ని స్కూల్లో వసతి గృహాలు నిర్మాణం చేపట్టిన, ఎస్సీ వసతి గృహానికి మాత్రం వర్తించలేదా అని ఆయన అన్నారు.ఇప్పుడు కురుస్తున్నటు వంటి వర్ష ప్రభావ పరిస్థితులలో ఏ సమయంలో ప్రాణనష్టం జరుగుతుందేమో నని విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు. వసతి గృహంలో విష సర్పాలు ప్రవేశిస్తున్నాయని విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా గత కొన్ని రోజులుగా వసతి గృహంలో వంట మనిషి లేక ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు తెలియజేశారు. కాబట్టి కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వం తక్షణమే ఈ విషయంపై స్పందించి చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ తరఫున విజ్ఞప్తి మరియు డిమాండ్ చేశారు.

## "వనమహోత్సవం" పలు సేవ "కార్యక్రమలలో జన సైనికులు




నిజం న్యూస్ చింతపల్లి అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 1)

వనమహోత్సవా కార్యక్రమంలో భాగంగా ఈ రోజు చింతపల్లి మండల కేంద్రంలో గలా పంచాయితీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన జనసేన పార్టీ నాయకులు. ముఖ్య అతిథిగా డా..వంపూరు గంగులయ్య హాజరయ్యారు. స్థానిక చింతపల్లి,గూడెం ,జిల్లా నాయకులు నాయకులు,ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా..గంగులయ్య పాల్గొన్నారు స్థానిక నాయకులు,జనసైనికులతో కలిసి పలు దేశవాళీ మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పత్రికేయమిత్రులతో మాట్లాడుతూ గౌరవ డిప్యూటీ సిఎం శ్రీ పవన్ కళ్యాణ్ సూచించిన వనమోహోత్సవా కార్యక్రమం అలాగే ఆయన జన్మదిన వేడుకలు సందర్బంగా ప్రతి జనసైనికుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మొక్కలు నాటడం జరుగుతున్నదని అలాగే క్లీన్ ఆంధ్ర,గ్రీన్ ఆంధ్ర వంటి పలు పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నామని పర్యావరణానికి మేలుచేసే పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు ఉప ముఖ్యమంత్రి గారు పర్యావరణ,అటవీ శాఖలపై ప్రత్యేకంగా సమీక్షిస్తున్నారని నియోజకవర్గ పరిధిలో ఇటువంటి పర్యావరణ కార్యక్రమాలుతో పాటుగా రెడ్ క్రాస్ సోసైటీ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.మన ప్రాంతమైన చింతపల్లి ఒకప్పుడు దట్టమైన అడవి ప్రాంతంగా ఉండేదని ఇప్పుడు అడవి అంతరించిపోయే పరిస్థితుల్లో ఉన్నాయని ప్రస్తుతం ఇటువంటి పర్యావరణ పరమైన అనేక కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేస్తు స్థానిక గిరిజన ప్రజలకు పర్యవరణంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారామ్,చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు,గూడెం మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు,పార్లమెంట్ ఎగ్జ్యూటివ్ మెంబర్ వీరవెంకట్,కిముడు కృష్ణమూర్తి,గాజుల శ్రీను,నాగు, రవి,స్వామి పాడేరు నాయకులు,సురేష్,మజ్జి నగేష్ కుమార్ తదితర జనసైనికులు పాల్గొన్నారు,



## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

పాలకొండ/సీతంపేట, సెప్టెంబర్ 1(నిజం చెపుతాం ప్రతినిధి) : వర్షాలు కురుస్తున్న కారణంగా ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి సూచించారు. ఈ మేరకు పాలకొండ మండలం అన్నవరం పిహెచ్సి ని ఆదివారం తనిఖీ చేశారు. అత్యవసర మందులు పిహెచ్సి లో సిద్ధంగా ఉంచాలన్నారు. పాము కాటు, కుక్కకాటు, ప్రథమ చికిత్స అవసరమైన ఇంజక్షన్లు, మందుల లభ్యతను పరిశీలించారు. విద్యుత్ అంతరాయం లేకుండా ఇన్వర్టర్, బ్యాటరీ బ్యాకప్ చెక్ చేసుకోవాలని సూచించారు. షిఫ్ట్ డ్యూటీ సమయపాలన పాటించాలని, వైద్య సిబ్బంది 24 గం. అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాల హెచ్చరిక కారణంగా కాన్పు తేదీ దగ్గరగా ఉన్న గర్భిణీలను వైటిసి లో వసతి గృహాలు, రిఫరల్ ఆసుపత్రుల్లో ముందస్తుగానే చేర్చాలన్నారు. ఎవరికి వైద్య సహాయం అవసరమైన జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని ఆమె ఆదేశించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన స్థితి లేకుండా అందుబాటులో వైద్య సేవలపై వివరించి అప్రమత్తం చేయాలని సూచించారు. వైద్యాధికారులు డా. కమల్ నాథ్, డా. వెన్నెల, సూపర్వైజర్ జగదీష్ తదితరులు ఉన్నారు.

### గర్భిణీ ల వసతి లిగృహం సందర్శన :

సీతంపేటలో గర్భిణీల వసతి గృహాన్ని డిఎంహెచ్ఓ విజయపార్వతి సందర్శించారు. గర్భిణీలకు అందజేస్తున్న పౌష్టికాహారం, ఆరోగ్య పర్యవేక్షణ వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. ప్రస్తుతం అడ్మిట్ అయిన వారు ఇంకా మిగిలిన ఉన్న బెడ్స్ ను పరిశీలించారు. వర్షాలు కారణంగా మారుమూల గిరిజన ప్రాంతాల నుండి ముందస్తుగా తీసుకు వచ్చిన గర్భిణీలను వెంటనే అడ్మిట్ చేసుకొని పూర్తి పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డ్యూటీ రోస్టర్ ప్రకారం సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. కాచి చల్లార్చిన నీరు, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను గర్భిణీలకు అందజేయాలన్నారు.

# ముగ్గురు విద్యార్థులు నీట మునిగి మృతి



- **పెద్దారవీడు మండలం కొత్తపల్లి గ్రామంలో తీవ్ర విషాదం**
- **తల్లిదండ్రులకు మిగిల్చిన తీవ్ర శోభ**

నిజం న్యూస్ సెప్టెంబర.1( ఎర్రగొండపాలెం ప్రతినిధి )ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం కొత్తపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. పంట పొలానికి ఏర్పాటు చేసుకున్న నీటి కుంటలోకి దిగిన ముగ్గురు విద్యార్థులు ఊపిరాడక మృతి చెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్న సమయంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదివారం సెలవు దినం కావడంతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వాన ఆదివారం మధ్యాహ్నం కొంచెం తెరపించడంతో కొందరు విద్యార్థులు ఆటలాడుకుంటూ గ్రామ సమీపంలోని ఓరైతు ఏర్పాటు చేసుకున్న నీటి కుంట వద్దకు వెళ్లారు. ఈ ఘటనలో మృతి చెందిన కొత్తపల్లి శివ (11) మార్కాపురంలోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో 6వ తరగతి చదువుతున్నాడు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న ఆరవీటి ఏడుకొండలు (9), కొత్తపల్లి మను (9) మృతి చెందారు. మృతులలోని ఓ విద్యార్థి కాలుజారి నీట మునగడంతో ఆ విద్యార్థిని రక్షించతానికి మిగతా మృతులలోని విద్యార్థులు కూడా జారీ నీటి కుంటలో పడి మృతి చెందడం జరిగింది. మిగతా ఇద్దరు ముగ్గురు విద్యార్థులు ఈ విషయాన్ని సమీపంలోని గ్రామస్తులకు తెలపడంతో వారు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందిన విద్యార్థులను బయటకు తీయడం జరిగింది. అనంతరం మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు తెలుపుగా చనిపోయిన విద్యార్థులను గ్రామంలోకి తీసుకురాగా ఆహాకారాలు మొదలయ్యాయి. విషయం తెలిసిన ప్రభుత్వ అధికారులు సబ్ కలెక్టర్ రెవెన్యూ పోలీసు అధికారులు నీటి కుంటను పరిశీలించడం జరిగింది. ఈ జరిగిన ఘటనపై పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఘటన స్థలాన్ని పరిశీలించి ఉన్నారు.

## వర్షాలతో పొంచివున్న ప్రమాదం: మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ



(నిజం న్యూస్) పెబ్బేరు మండలం సెప్టెంబర్ 1 పట్టణ పరిధిలోని మొదటి వార్డు అంబేద్కర్ నగర్ లో మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ గారు భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పాత గృహ న వం ు దా య ా ల న ు పర్యవేక్షించి ఇంట్లో వారిని జాగ్రత్తగా ఉండాలని సూచించారు అందులో భాగంగా కాలనీకి చెందినటువంటి జామపల్లి పెంటన్న గారి ఇల్లు శిథిలావస్థకు చేరి ఒక వైపు కూలిపోయిన విషయం తెలిసిన వెంటనే చైర్-పర్సన్ గారు అక్కడికి చేరుకొని జెసిబి సహాయంతో కూలిన మట్టిని,రాళ్లను తొలగించి వారిని ఇంటి నుంచి తాత్కాలికంగా భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అందించినటువంటి డబల్ బెడ్రూమ్ గృహ సముదాయాలకు లోకి పంపించడం జరిగింది...అలాగే కాలనీలో శిథిలావస్థకు చేరుకున్న గృహాలు మరియు గుడిసె లలో నివాసముంటున్నటువంటి వారికి డబల్ బెడ్ రూంల దగ్గర తాత్కాలిక నివాసం ఏర్పాటు చేయడం జరిగింది... కావున పట్టణ ప్రజలను ప్రమాదభరితంగా ఉన్నటువంటి గృహాలను విడిచి అక్కడికి చేరుకోవాలని కోరారు...

## రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తమై ఉండాలి: డి ఎస్ మహేష్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్1 తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు వనపర్తి జిల్లా ప్రజలకు అందరికీ మనవి చేయడం ఏమనగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తమై ఉండాలి. పాడుబడ్డ మట్టి మిద్దెలలో ఉండకండి మీకు ఒకవేళ ఇల్లు లేకపోతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు గాని ప్రభుత్వ బడులలో గాని ఇతర భవనాలలో గాని ఉండడానికి వీలు చూసుకోండి మరి మీ పిల్లలను బయటకు వెళ్ళనివ్వకండి ఎంతో అవసరం అయితే తప్ప రోడ్లమీదకి రాకండి.

## నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ వైభవ్ ప్రజలకు సూచనలు



నగర్ కర్నూల్ జిల్లా సెప్టెంబర్ 01 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-నగర్ కర్నూల్ జిల్లా లోని గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా శ్రీశైలం వెళ్లే ప్రధాన రహదారి నల్లమల అటవీ ప్రాంతంలో అక్కడక్కడ డ్యామేజ్ అయినందున వాహనాలు వెళ్ళడానికి అవకాశం లేకుండా భారీగా ట్రాఫిక్ జామ్ అయినది కావున హైదరాబాద్, వివిధ జిల్లాల నుంచి వయా కల్వకుర్తి, అచ్చంపేట మీదుగా శ్రీశైలం వెళ్లే భక్తులకు మనవి ఏమనగా శ్రీశైలం వెళ్లే కార్యక్రమాలను కొన్ని రోజులపాటు తాత్కాలికంగా వాయిదా వేసుకోగలరని మనవి.హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలను వెల్దండ మండలం పరిధిలోని కొట్ర జంక్షన్ వద్ద మరియు వంగూరు మండలం కొనేటిపురం టోల్ ప్లాజా దగ్గర ఆపివేయడం జరుగుతుంది.కాబట్టి శ్రీశైలం వెళ్లే భక్తులు వాహనదారులు ఇట్టి విషయంలో పోలీసువారికి సహకరించగలరని మనవి.

## కరుణించి చెరువులు నింపుతున్న వరుణ దేవునికి పూజలు



వనపర్తి బ్యూరో 02 సెప్టెంబర్ (నిజం న్యూస్) : కృష్ణమ్మ,తుంగభద్ర తలాపున ప్రవహిస్తున్నా....చెరువులకు నీళ్ళు ఇవ్వలేని పాలకులు.కరుణించి చెరువులు నింపుతున్న వరుణ దేవున్నికి గంగమ్మ తల్లికి బి.ఆర్.ఎస్ పూజలు.తాళ్ళ చెరువు దగ్గర గంగమ్మ తల్లికి జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ నాయకులు పసుపు,కుంకుమ,పూలు సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా కృష్ణా తుంగభద్ర నదులు పొంగి పొర్లుతున్న నీళ్ళు వృధాగా పోతున్న ఆ నీటిని చెరువులకు కాలువల ద్వారా చెరువులు నింపడాన్నికి పాలకులు శ్రద్ధ వహించలేదని గతంలో ఎర్రటి ఎండలో చెరువులు మత్తటి దుంకే విధంగా కృషి చేసిన నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసారు.పాలకుల నిర్లక్ష్యాన్ని కళ్ళారా చూసిన వరుణ దేవుడు కరుణించి ఈరోజు విస్తారంగా వర్షాలు కురిపిస్తున్నాడు అని అందుకే గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించినాము అని అన్నారు.ఇప్పటికే ఈదుల చెరువు,తాళ్ళ చెరువు,నల్ల చెరువులోకి 60శాతం నీరు చేరిందని చెరువులు నిండి వరదలు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని అధికారులు,నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,కౌన్సిలర్ బండారు.కృష్ణ,హుస్సేన్,రాము,శివ,ఇంతియాజ్,తోట.శ్రీను, వడ్డే.మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్.ఐ వెంకటేష్...






**- కత్వా వాగు వద్ద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న ఎస్.ఐ.**

**- వాగు నీటి ప్రవాహం వద్ద పోలీసు భద్రత.**

అమనగల్ సెప్టెంబర్ 01 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అమనగల్లు మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ కోరారు.ఆదివారం మండల పరిధిలోని మేడిగడ్డ తాండ. శంకర్ కొండ తాండ గ్రామపంచాయతీ ల మధ్య ఉన్న కత్వా వాగు పొంగి ప్రవహిస్తున్న కత్వా వాగు ను ఎస్.ఐ వెంకటేష్ గిరిజన ప్రజలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. గిరిజన ప్రజలు చేపల వేటకు వాగు వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ కోసం వాగు వద్దకు వెళ్ళొదన్నారు.వాగులు వంకలను ప్రజలు దాటే సాహసం చేయకుండా రైతులు ప్రజలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ బాల్ రెడ్డి,కానిస్టేబుల్స్ ప్రవీణ్, ఇబ్రహీం,మల్లేష్,శివ కుమార్ గిరిజన ప్రాంతా ప్రజలు విజయ్ రాథోడ్,సురేష్,భాస్కర్,సిద్దు,రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో భారీ వర్షం కూలిన ఇల్లు...



కల్వకుర్తి తలకొండపల్లి సెప్టెంబర్ 01 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల పరిధిలోని కేంద్రంలో వెల్జాల్ గ్రామం లో శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఎస్సీ కాలనీలోని 3వ వార్డులో యాస చెన్నయ్య, యాస చెన్నమ్మ ఇల్లు కూలిపోయింది.అదృష్టం బాగుండి ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. వర్షం కారణంగా కుటుంబం ఆశ్రయం కోల్పోయిందని, తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి త్వరలోనే ప్రజా ప్రభుత్వంలో ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేపి స్తామని. అలాగే పైఅధికారులు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా సాహయం అందేటట్టు చూడాలని అధికారులు కోరడం జరిగింది తక్షణ సహాయంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు 2500 ఆర్థిక సాయం అందించారు %౿% మరో 3 ఇండ్లు పాక్షికంగా వర్షానికి దెబ్బతిన్న 1).వద్దే రాజు తండ్రి పేరు మేకల. జంగయ్య 2) వద్దే సాయిలు 3). పూల్జాల జంగయ్య ఇళ్లను కూడా పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి.అరిఫ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి అబ్బాస్, మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి కృష్ణయ్య గౌడ్, నాయకులు , ఎల్ మల్లేష్ వద్దే రాజు, చింతకాయల లక్ష్మణ్, పులిజాల విష్ణు, పి వేణు, ఎం రమేష్, ఎల్ కుమార్ వి అంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




నాగర్ కర్నూల్ జిల్లా సెప్టెంబర్ 01 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-నాగర్ కర్నూల్ జిల్లా లోని రానున్న 48 గంటలలో జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పాలనాధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08540-230201 కు సమాచారం అందించాలని సూచించారు.ఈ కంట్రోల్ రూమ్ నిరంతరం 24/7 పని చేస్తుందని, కంట్రోల్ రూమ్ ద్వారా సమాచార సేకరణ కోసం ప్రత్యేకంగా అధికారిక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైనట్లు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఏ సమయంలోనైనా ప్రజలు ఫోన్ ద్వారా కంట్రోల్ రూంకు సమాచారం తెలుపవచ్చని సూచించారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేలా ఆయా శాఖల అధికారులను, సిబ్బందిని అప్రమత్తం చేశామని కలెక్టర్ తెలిపారు.

## నారాయణపేట జిల్లాలో వాగులు వంకలు పొంగిపొర్లుతునందున పోలీస్ పహారా



**- జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 ( నిజం న్యూస్)జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి మరియు రోడ్లపై నుండి నీళ్ల ప్రవాహం వెళుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాలువలు చెరువుల దగ్గరకి ఎవరు వెళ్లరాదని, అలుగులు పారుతున్న రోడ్ల పై చెరువుల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలు, వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు. నారాయణపేట సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు షేర్నపల్లి వాగును పరిశీలించి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు అటు వెళ్ళరాదు అని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ గారు తెలిపారు.

## మర్రికుంట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**- నాటి ముఖ్యమంత్రి వైఎస్ ఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కురిసిన భారీ వర్షాలు**



వనపర్తి బ్యూరో 02 సెప్టెంబర్ (నిజం న్యూస్) : గత కాంగ్రెస్ ప్రభుత్వంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భారీ వర్షాలతో చెరువులు వాగులు, వంకలు, అలుగులు పారావి మళ్లీ 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత భారీ వర్షాలు కురుస్తున్నాయి చెరువులు వాగులు వంకలు అలుగులు పారుతున్నాయి వనపర్తి పట్టణంలో 9వ వార్డులో మర్రికుంట చెరువు నిండుకుండల మారింది. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, ప్రభుత్వ అధికారులు చెరువులను పరిశీలించారు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వనపర్తి నియోజకవర్గం లో కూలిన ఇండ్లను లోతట్టు ప్రాంతంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు వనపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు కురుస్తున్న వర్షాలకు చిన్న పిల్లలను బయటకు రాకుండా తల్లిదండ్రులు చూసుకోవాలి అన్నారు వీధుల్లో ఉండే ఇనుప స్తంభాలను తాగకుండా చూసుకోవాలి నియోజకవర్గం లో ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## ఎం సి హెచ్ లో వరద నీటిని జెసిబి సహాయంతో బయటికి పంపిన ఆర్ఎంఓ డాక్టర్ బంకల బంగారయ్య



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న కారణంగా ఎం సి హెచ్ హాస్పిటల్ ని సందర్శించి హాస్పిటల్ పరిసరాలలో నిలిచిన నీటిని జెసిబి ల సహాయంతో నీటిని దారి మళ్లింపు అదేవిధంగా రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్న ఆర్ ఎం ఓ బంకల బంగారయ్య అదేవిధంగా అసిస్టెంట్ ఇంజనీర్ ఏ ఈ సాదిక్ కూడా ఉన్నారు. పారిశుధ్య కార్మికులకు సూచనలు ఇచ్చారు

## ప్రయాణ ప్రాంగణమా మేకల పాకనా



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ (01) నిజం చెపుతాం అసలే గట్టు మీది ప్రాంతం చుట్టూ కిలో మీటర్ల దూరం వరకు ఊరు లేని గుట్ట ప్రాంతం అదే నారాయణ ఖేడ్ నుండి కంగ్టి కి వెళ్లే రోడ్డులో ఉన్న గౌడ్ గామా చెవ్ రస్తా (ప్స్ రోడ్ ) నిలువ నీడ లేక వివిధ గ్రామాల ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే 1996 సంవత్సరములో వాటర్ షెడ్ పథకము నిధుల ధ్వారా ప్రయాణ ప్రాంగణం నిర్మించినారు... ఇప్పుడు అది పశువుల. మేకల షెడ్డుగా మారింది స్థానిక పశువుల. మేకల కాపారులు మేత మేపి ఆ మేకలను అందులో కూర్చో బెట్టి సేదతీరుస్తున్నారు..అసలే వర్షాకాలం దీని వాళ్ళ పేడ మూత్రముతో దుర్గంధంగా మారడం తో ప్రయాణికులు. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: రేవల్లి మండలం ఎమ్మార్వో లక్ష్మీదేవి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 రేవల్లి మండలంలో అన్ని గ్రామాలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బడికి వెళ్లే విద్యార్థులకు, వివిధ వృత్తి ఉద్యోగాలు చేసుకునేవారికి మరియు కూలీలకు తీవ్ర అంతరాయం కలిగింది. ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఎవరు ఉండకూడదు. పాత కరెంటు స్తంభాలను ఎవరూ తాకరాదు. ముఖ్యంగా పిల్లలను చెరువుకు, చేపలు పట్టడానికి వెళ్లకుండా చూసుకోవాలి" అని సూచించారు. అదేవిధంగా కేశంపేట వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుని పరిశీలించడం జరిగింది.ప్రజలు ఎవ్వరు బయటికి రాకూడదని విజ్ఞప్తి చేయడం జరిగింది

## కురుస్తున్న వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి



**- మండ్ల దేవన్న నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు**

వనపర్తి బ్యూరో 02 సెప్టెంబర్ నిజం న్యూస్) : గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఇంకా రెండు రోజులు వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నైపద్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి ఇప్పటికే నియోజవర్గం లో తిరుగుతూ ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించినారని కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు విలేకరులకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. చెరువులకు గండ్లు పడి గ్రామాలలో వరద వస్తుందన్నారు వర్షం వరదల్లో సెల్ఫీల కోసం యువత ప్రాణాలను పణంగా పెట్టొద్దన్నారు కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప బయటికి రావద్దుముఖ్యంగా వనపర్తి పట్టణంలో రాయిగడ్డ 1.వ వార్డు నడిగేరి పట్టణ పాత ప్రాంతాలు లో శిధిలావస్థలో ఉన్న ఇళ్లల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలిఎక్కడైనా ఇనుప స్తంభాలు, పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలివ్యవసాయ బావుల వద్ద బోర్లు వద్ద నాణ్యత గల సర్వీస్ వైరును తగినంత ఎత్తులో ఉంచవలెను మెయిన్ స్విచ్ స్టార్టర్ ఇనుప డబ్బాలో కాకుండా ప్లాస్టిక్ డబ్బాలో బిగించు కోవాలి అలుగు పారిన చెరువుల దగ్గరకి వాగుల దగ్గరికి ఎవరు పోకుండా జాగ్రత్త పాటించాలి అని అన్నారు.

## చెన్నూరు గ్రామానికి రాకపోకలు బంద్ ఉప్పొంగిన వాగులు



నిజం న్యూస్ గోపాల్పేట గోపాల్పేట మండల కేంద్రంలోని చెన్నూరు గ్రామానికి భారీ వర్షం కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి చెన్నూరు గ్రామస్తులు గ్రామం నుంచి వెళ్లడానికి గోపాల్పేట మరియు తాడపత్రి గ్రామాల చెరువులు నిండడం వలన రోడ్డుపై నుంచి నీళ్లు భారీగా వెళుతున్నాయి గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి చెరువులు కుంటలు నిండుకుండలా మారాయి అధికారులు తక్షణమే స్పందించి సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# గోదావరిఖని: ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలి



రామగుండం సెప్టెంబర్ 1, నిజం న్యూస్.ఆదివారం రోజున కురుస్తున్నటువంటి భారీ వర్షాన్ని దుష్టిలో ఉంచుకొని,పెద్దపల్లి జిల్లా మరియు రామగుండం నియోజకవర్గంలోని పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులందరూ.. ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని,వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.అదేవిధంగా రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఎక్కడ ఇబ్బందులు జరిగిన ప్రజలు,అధికారులు దృష్టికి నా దృష్టికి తీసుకురండి అని ఎమ్మెల్యే అన్నారు.

# పొంగి పొర్లుతున్న వాగులు.గ్రామాలకు రాక పోకలకు అంతరాయం

**-ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి.**
**-తహసీల్దార్ బి.విజయ..సీఐ రవి కుమార్.**





బయ్యారం:సెప్టెంబర్.01.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో శనివారం నుండి ఎడతెరిపి లేకుండా వచ్చిన వర్షాలతో మండలంలోని చాలా గ్రామాల్లో రైతుల పంట పొలాలు నీట మునిగాయి.అదే విధంగా సుద్ద రేవు గ్రామం వద్ద ఆదివారం బయ్యారం పెద్ద చెరువులోకి ప్రవహించే పంది పంపుల వాగు,మసి వాగు,కొంగర వాగు లో వరద నీరు ఉధృతికి సుద్దరేవు ప్రధాన రహదారిపై వరద నీరు ప్రవహించడంతో కంబాలపల్లి నారాయణపురం,రామచంద్రాపురం ,మిర్యాలపెంట,లక్ష్మీ పురం గ్రామప్రజల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.అదే విదంగా బయ్యారం నుండి మొట్లతిమ్మాపురం గ్రామం మధ్యలో వట్టేరు వాగు ఉధృతంగా వరద నీరు రావడంతో ఆ గ్రామానికి రాక పోకలు నిలిచి పోయాయి.అదే విదంగా గౌరారం నుండి మహబూబాబాద్ వెళ్లే మార్గ మధ్యలో గౌరారం కట్టు కింద లోలెవల్ బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహించడంతో ఆ గ్రామ ప్రజలు బాలాజీపేట మీదుగా ఉప్పలపాడు రోడ్డు నుండి చుట్టు తిరిగి జిల్లా కేంద్రానికి పోవల్సి వచ్చిందని తెలిపారు.అదేవిధంగా అల్లిగూడెం కంబాలపల్లి మధ్యలో పంది పంది పంపుల వాగు ఉధృతంగా ప్రవహించడంతో పందిపంపుల గ్రామం,కంబాలపల్లి ,రెడ్యాతండా గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయాయి.తుఫాన్ ప్రభావం వల్ల అధికారుల ముందస్తు హెచ్చరికలతో బయ్యారం పోలీసులు,రెవిన్యూ అధికారులు స్థానికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొని వరద ఉధృతి ఉన్న వాగుల వద్ద,వాహన రాక పోకలు ఇబ్బందులు లేకుండా కట్టడి చేశారు.ఈ వరద ప్రభావం ఎక్కువ గా ఉన్నా గ్రామాల్లో బయ్యారం మండల రెవిన్యూ సిబ్బందితో కలిసి తహసీల్దార్ బి.విజయ,పోలీస్ సిబ్బందితో సిఐ రవికుమార్,ఎస్ఐ తిరుపతి మండలంలో వరద ప్రభావం ఉన్న అన్నీ గ్రామాల్లో పర్యటించారు.

# మంత్రి పొంగులేటితో కలెక్టర్ రాహుల్ శర్మ వీడియో కాన్ఫరెన్స్



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 1: రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తయాన్నాయన్న విషయం అందరికి తెలిసిన విషయమే, కాగా రేపటి వరకు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ సూచన నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని విపత్తుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తామని మంత్రితో చెప్పారు.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం




మహాదేవపూర్(భూపాలపల్లి) సెప్టెంబర్ 01(నిజం చెపుతాం న్యూస్) ఆదివారం బెగ్లూర్ మరియు రాపల్లికోట గ్రామాల లోని యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాల ఆవరణంలో, స్వచ్ఛదనం - పచ్చదనం లో భాగంగా పాస్టర్లు జోసఫ్, ప్రకాష్, సురేష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాస్టర్లు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం చాలా మంచిది అని కొనియాడుతూ.. బైబిల్ లో "ఆదికాడం 1:11" లో "దేవుడు - గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు వృక్షములను, భూమి మొలిపించునట్లు పలికిన వాక్యాలను వివరిస్తూ, ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యేసు ప్రేమించు చున్నాడు పరిచర్య లు ఫౌండర్ పాస్టర్ జోషఫ్ - మరియ రెండు గ్రామాల సంఘ సభ్యులు, ప్రేయర్ టీమ్ సభ్యులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ పెద్దలు, ప్రేయర్ టీం సభ్యులు, విశ్వాసులు పాల్గొని మొక్కలు నాటి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి, మరియు సహచర మంత్రివర్గానికి, పాస్టర్లు ధన్యాదములు తెలియచేశారు.

# గురుకులంలో నూతన వరవడికి శ్రీకారం

**తరచూ తనిఖీలు... అవినీతికి చెక్..!**
**నిఘానేత్రంలో గిరిజన గురుకులాలు**
**అమల్లో కి రానున్న ఫేస్ యాప్**
**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**
**అవినీతి,విధులకు ఎగనామపెట్టే ఉద్యోగుల పట్ల నజర్..!**
**విద్యార్థులలో స్కిల్ డెవలప్మెంట్ పెంచేందుకు ప్రత్యేక కార్యచరణ**
**గురుకులం అంటేనే గృహం**
**గిరిజన గురుకులాల పై ప్రత్యేక కథనం**






స్టేట్ బ్యూరో, సెప్టెంబర్1,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలో సుమారు 1022 గురుకులాలు ఉన్నాయి. అందులో గిరిజన గురుకుల పాఠశాలలు, కళాశాలలు,మినీ గురుకులాలు, లా కాలేజీ, సైనిక్ స్కూల్ సుమారు 165 ఉన్నాయి.ఈ గురుకులాలలో ఎంతో మంది విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని వారి భవిష్యత్తును బంగారు బాటగా వెయ్యడం కోసం గిరిజన గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి (ఐఏఎస్) ప్రత్యేక కార్యాచరణలను రూపొందిస్తున్నట్లు కార్యాలవర్గాలు తెలిపాయి. గిరిజన గురుకుల హెడ్ ఆఫీస్ లో పనిచేస్తున్న అడిషనల్ కామా డిప్యూటీ సెక్రటరీలతో పాటు ఆర్సీలతో సమావేశం నిర్వహించుకొని ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.గతంలో కూడా ఈ గిరిజన గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎంతోమంది ఐఐటి, మెడిసిన్, ఫైన్ ఆర్ట్ లో సీట్లు సంపాదించడం జరిగిందని తద్వారా రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకులాల కంటే గిరిజన గురుకులాలలో అభ్యసించే విద్యార్థులు ముందంజలో ఉన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలలో విద్యను పటిష్టం చేసేందుకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 5000 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం తెలిసిందే.. గురుకులాలలో మౌలిక సదుపాయాలు తోపాటు సరిపడా భవనాలను నిర్మించి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను బోధనేతర సిబ్బందిని నియమించి వారికి ఏ లోటు లేకుండా తీర్చిదిద్దడం కోసం కృషి చేస్తున్నారు.

### నిరంతర తనిఖీలు..

గిరిజన గురుకులాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో కళాశాలలో నిరంతర తనిఖీలు నిర్వహించి వాటిని పటిష్టం చేయడం కోసం గిరిజన గురుకుల సొసైటీలో ఉన్న అధికారులు సైతం ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని తద్వారా ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని పాఠశాలలో కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను విద్యార్థులకు అందిస్తున్న విద్యాతీరును ఎప్పటికప్పుడు పరిశీలించి వారికి సూచనలు చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యార్థులకు బోధించే తీరును కూడా ప్రత్యక్షంగా వీక్షించడం జరుగుతుందని ప్రతి ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ, లెసన్ ప్లాన్ ఉపయోగించాలని సిసిఈ మెథడ్ లో విద్యార్థులకు విద్యాబోధన అందించాలని ఆ విధంగా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అకాడమీ క్యాలెండర్ను పకడ్బందీగా అమలు చేసే విధంగా తనిఖీ సమయంలో వాటిని పరిశీలించడం జరుగుతుంది. ప్రతి గురుకులాన్ని ఓ దేవాలయంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని అన్నారు. గురుకుల పాఠశాల కళాశాల ఆవరణంలో కిచెన్ గార్డెన్ తో పాటు ఆట వస్తువులు ప్లే గ్రౌండ్ లో శుభ్రంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

### గురుకులంలో రానున్న నూతన యాప్ ...

గిరిజన గురుకులాలలో అధికారులు తనిఖీ చేసే సమయంలో యాప్ ని ఉపయోగించి ప్రత్యక్షంగా ఫేస్ ఫోటోను యాప్ లో నమోదు చేయాలని తద్వారా లాటిట్యూడ్, లాంగిట్యూడ్ లో అధికారి అక్కడే తనిఖీ చేస్తున్నారా లేదా తెలుస్తుందని ఈ యాప్ గురుకుల హెడ్ ఆఫీస్ నుండి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని గిరిజన గురుకులాల కార్యదర్శి సీతాలక్ష్మి తెలిపారు. గురుకుల హెడ్ ఆఫీస్ లో ఉన్న అడిషనల్, డిప్యూటీ సెక్రటరీలతో సమన్వయం చేసుకొని సమావేశం నిర్వహించుకొని ఈ యాప్ తయారికి నిపుణుల సలహాలు సూచనలు తీసుకొని ఈ యాప్ తయారు చేయడం జరుగుతుందని త్వరలోనే ఈ అమలులోకి రానుందని పేర్కొన్నారు.

### విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ..

గిరిజన గురుకులాలలో పనిచేసే ప్రతి ఉద్యోగి తన విధుల పట్ల అలసత్వం ప్రదర్శించి నిర్లక్ష్యం వహించినట్లయితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చర్యలు తీసుకుంటామని కార్యదర్శి సీతాలక్ష్మి హెచ్చరించారు. పాఠశాలలు కళాశాలలో పనిచేసే ప్రిన్సిపాల్ డిప్యూటీ వార్డెన్ లతో పాటు ఉద్యోగులు, బోధనేతర సిబ్బంది తమ విధులను సక్రమార్కంగా నిర్వర్తించాలని విద్యార్థుల బాగోగులే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతి ఉద్యోగి గురుకుల పాఠశాలలోనే ఉండాలని పట్టణ ప్రాంతాల నుండి రాకపోకలు చేస్తే సహించబోనని హెచ్చరించారు.

### అవినీతి, విధులకు ఎగనామ పెట్టే ఉద్యోగులపై నజర్..

కార్పొరేటు ధీటుగా విద్య ప్రార్ధించాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తుందని అటువంటి రూపాయలను సక్రమంగా వినియోగించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడినట్లయితే కటకటాల పాలు కాక తప్పదని హెచ్చరించారు. గురుకులాలలో కొంతమంది అవినీతి,విధులకు ఎగనామపెట్టే వారు కూడా ఉన్నారని వారి పైన ప్రత్యేక దృష్టిని ఉంచడం జరిగిందని ఇప్పటికైనా వారు తీరును మార్చుకోవాలని తీరు మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని అన్నారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని వారికి పౌష్టికరమైన ఆహారాన్ని అందించి వారి బాగోగులను ఎప్పటికప్పుడు పట్టించుకోవాలని సూచించారు. విద్యార్థులలో సోషల్ అవేర్నెస్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ పెంచడం కోసం మంచి నైపుణ్యం గల ట్రైనర్ తో ప్రతి గురుకుల పాఠశాల కళాశాలలో సుమారు రెండు నుంచి మూడు నెలల వరకు ఒక ప్రత్యేకమైనటువంటి కార్యాచరణ ఏర్పాటు చేసి విద్యార్థులకు బోధించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

### గురుకులం అంటేనే గృహం...

గురుకుల వ్యవస్థలో పని చేసే ఉద్యోగులు ప్రతి ఒక్కరు ఈ గురుకులాలను ఒక గృహముల మలుచుకొని పనిచేయాలని అన్నారు. వృత్తి నిబద్ధతను పాటించి గురుకులంలో ఇష్టంగా పనిచేసే విద్యార్థుల యొక్క తలరాతలను మార్చాలని విద్యార్థుల యొక్క గుండెల్లో చెరిగిపోని ముద్ర వేసుకునే విధంగా ఉద్యోగులు పనిచేయాలని అన్నారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువుల తల్లి నీడలో కలుసుకొని ఉంటున్న విద్యార్థులకు తమ యొక్క తల్లితండ్రుల లోటు లేకుండా చూడాలని ఆ బాధ్యత ప్రతి ఉద్యోగి పైన ఉందని అన్నారు. గురుకులాలలో విద్యనభ్యసించే విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగుల దగ్గరికి వచ్చి ఒక ప్రశాంతమైన వాతావరణంలో ఫ్రెండ్లీ ఉద్యోగుల భాగంగా తమ సమస్యలను చెప్పుకునే విధంగా ఆ వాతావరణాన్ని క్రియేట్ చేసుకోవాలని కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసర పరిస్థితి లో డయల్ 100, మరియు 108 కి ఫోన్ చేయండి.**
**- అధికారులు తమ శాఖలు రోడ్లు, కరెంట్, జీపీ, సంబందించిన సమస్యలను తొందరగా పరిష్కరించాలి.**
**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు.**



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్, 01:రాష్ట్రంలో అతి భారీ వర్షాల నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గం విద్యార్థులకు,ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు అని గంధసిరి జ్యోతిబసు విజ్ఞప్తి చేశారు.గత 3రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు,వంకలు,కాలువలు పొంగి పొర్లుతున్నాయి.మరియు రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి అని తెలంగాణ హైదరాబాద్ వాతావరణ శాఖ చెపింది.,కావున డోర్నకల్ నియోజకవర్గం విద్యార్థులకు,ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలి.మరియు అవసరమైతే తప్ప బయటికి రావద్దు.అదేవిధంగా విద్యార్థులు చెరువుల దగ్గరికి వాగుల దగ్గరికి చేపలు పట్టడానికి వెళ్ళవద్దు అని విజ్ఞప్తి చేశారు.ఎక్కడైనా ఇనుప స్థంబాలు, పరికరాలు ఉంటే వాటిని ముట్టుకోకుండా ప్రజలు జాగ్రత్త పడాలి.,అదేవిధంగా రైతులు పొలాలు, చెలకల దగ్గరికి పోవడం, స్టార్టర్ వెయ్యడం,స్థంబాల దగ్గరికి పోవడం లాంటివి చెయ్యవద్దు అని విజ్ఞప్తి చేశారు,.శిథిలావ్యవస్థలో ఉన్న ఇళ్లల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి,.అధికారులకి సమాచారం ఇవ్వాలి అని సూచించారు.,తడిసిన కరెంట్ స్విచ్ బోర్డులను ముట్టుకోవద్దు అని అన్నారు. మరియు నియోజకవర్గంలో చాలా మండల కేంద్రాలలో చెరువు కట్టలు తెగాయ్,రోడ్లు కొట్టుకపోయాయి, కరెంట్ తీగలు,స్థంబాలు నేల పై పడ్డాయి,డ్రైనేజీ కాలువలల్లో చెత్త కూరక పోయి నీళ్లు ఆగి పొయ్యాయి కావున అధికారులు తమ శాఖలకి సంబంధించిన పనులు పరిష్కరించాలని ప్రజలను ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఎన్సీపీ పార్టీలో విద్యార్థి నాయకుల చేరిక



రామగుండం సెప్టెంబరు 1, నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా:స్థానిక గోదావరిఖని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో..వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగినది.ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథి గా హాజరై ఎస్.ఎఫ్.ఐ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ నాగుల శివకుమార్ కు,తన అనుచరులకు,విద్యార్థి నాయకులకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఉన్న ఎన్సీపీ పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఎన్సీపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా ఎదుగుతుందని,విద్యార్థి నాయకులు ఎన్సీపీ పార్టీలో చేరడం శుభ సూచకం అని, విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని,నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ కాంగ్రెస్ లో కీలక భాధ్యతలు అప్పగిస్తామని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరగని పోరాటం చేసి,విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని,ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఆదేశాలతో ఈ జాయినింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీపీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,మొలుగూరి మహేష్,అక్కపెల్లి చంద్రశేఖర్ ఆజాద్,కుమ్మరి నాగార్జున,బండ గోపిచంద్,సుందిళ్ల సూర్యమహదేవ్,నూనెటి పవన్,బొద్దుల వరుణ్,బదావత్ గురుదాస్ లతో పాటు,అదిక సంఖ్యలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో విలేకరుల సమావేశం




రామగుండం సెప్టెంబర్1, నిజం న్యూస్. తేదీ:-01/9/2024 ఆదివారం రోజున గోదావరిఖని లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,పవర్ మినిస్టర్ హోదాలో ఏడుగురు శాసనసభ్యుల సహకారం మంత్రి శ్రీధర్ బాబు,ప్రోత్సాహంతో ప్రోటోకాల్ చైర్మన్ వేణు అన్న,సహకారంతో 4లక్షల ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయాన్ని 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ విస్తరణను చేపట్టాలని ప్రకటించడం,యావత్ రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ఇవాళ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకున్నదని గర్వంగా తెలియజేస్తున్నామని గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రామగుండం పారిశ్రామిక ప్రాంతం మసక బారి పోయినదని,గత బీఆర్ఎస్ హయాంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి ఒక కంపెనీ కాదు కదా..కనీసం చిన్న కార్యాలయము కూడా ఏర్పాటు చేయబడలేదు,అని మరి కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజా ప్రభుత్వం అని ప్రజా సంక్షేమం కోసమే,ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి తో.. పాటు,వివిధ శాఖల మంత్రులు కట్టుబడి ఉన్నారని,అదేవిధంగా 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ సాధనలో నాలుగు లక్షల ప్రజల కోరికను దృష్టిలో ఉంచుకొని పవర్ ప్లాంట్ ఏర్పాటును త్వరలోనే చేపడతామని తెలియజేసిన, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని,అదేవిధంగా మంత్రి శ్రీధర్ బాబుకి,పొన్నం ప్రభాకర్, విజయరమణారావు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఎంపీ వంశీకృష్ణ,గడ్డం వినోద్,వివేక్ తో పాటు, సింగరేణి సిఎండి బలరాం నాయక్,కలెక్టర్లు శ్రీ హర్ష, అరుణశ్రీ,తదితరులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను,అని అదేవిధంగా ఇంత పెద్ద ఎత్తున చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు,పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్ లతో పాటు,ఆయా విభాగాల అధ్యక్షులు,పాత్రికేయులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి,**

తొర్రూర్ సెప్టెంబర్ 01 (నిజం న్యూస్)మూడు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి లు కోరారు. అంతేకాకుండా తడిచిన చేతులతో కరెంటు స్విచ్ బోర్డులను స్తంభాలను తాకవద్దని కూలిపోయే ఇండ్లలో నివసించవద్దని, పొంగిపొర్లుతున్న చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడి సెల్ఫీల పేరిట ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆపత్కాల పరిస్థితిలో ఉన్న ప్రజలు ఎవరైనా కనిపిస్తే వారిని వెంటనే ఆదుకునేందుకు, సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండి వారికి చేయూతనందించాలని తగు సూచనలు చేశారు.

# రామగుండం నగర పరిధిలో.. విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

రామగుండం సెప్టెంబర్ 1,నిజం న్యూస్.రామగుండం ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశాన్ని ప్రజా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి,800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను నిర్మించాలని నిర్ణయించిందని, తెలంగాణ జెన్ కో సింగరేణి సంయుక్తంగా ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రామగుండం నగరంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర బీసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ హర్ష లతో పాటు, విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. రామగుండంలోని 800 మెగా వాట్ల టీజీ విద్యుత్ ప్లాంట్ స్థలం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందం సందర్శించారు. అనంతరం సెక్టార్ 2 వద్ద 3 కోట్లతో నిర్మించిన నైపుణ్య కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.డి. ఐ.సి క్రింద చేపట్టే పలు అభివృద్ధి పనులకు,సింగరేణి ఆధ్వర్యంలో 5 కోట్ల నిధులతో 23 కిలోమీటర్ల అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రామగుండం ప్రజల అభీష్టం మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రభుత్వం రామగుండంలో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మిస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. సింగరేణి,తెలంగాణ జెన్ కో సంయుక్తంగా ఈ పవర్ ప్లాంట్ నిర్మిస్తాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన భూమి ఇతర సౌకర్యాల కల్పనకు స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సహకరించి ఎంత తొందరగా ప్రతిపాదనలు పంపితే అంత తొందరగా పవర్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తామని,పవర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి నిన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఆమోదింపజేసుకొని సూత్ర ప్రకటనకు నిర్ణయించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.1971లో ఏర్పాటుచేసిన రామగుండం ఆర్.టి.ఎస్ బీ బ్లాక్ 50 ఏళ్లపాటు ఈ రాష్ట్రానికి దేశానికి సేవలు అందించి సాంకేతిక కారణాలతో మూసి వేయాల్సి వచ్చిందని,ఈ ప్రాజెక్టుతో స్థానిక ప్రజలకు ఉన్న భావోద్వేగాలను గుర్తించి ఇక్కడే పవర్ ప్లాంట్ నిర్మించాలని నిర్ణయించామని అన్నారు.ఇందిరమ్మ రాజ్యం వస్తుంది.రామగుండంలో పవర్ ప్లాంట్ నిర్మిస్తామని నాడు పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగిందని, నేడు ఆ హామీ అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.రాష్ట్రంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.2,500 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని,10 లక్షల రూపాయల






వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం విస్తరింపజేసామని, పేదలందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3,500చొప్పున ఇందిరమ్మ ఇండ్లను మొత్తం 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేశామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు బృందం అమెరికా దక్షిణ కొరియా దేశాలలో పర్యటించి రాష్ట్రానికి దాదాపు 36 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొని వచ్చిందని,వీటి ద్వారా స్థానికంగా తెలంగాణ యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించాలని లక్ష్యంతో స్కిల్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించి దాని ప్రకారం ప్రభుత్వంలోని ఖాళీలను భర్తీ చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన 8 నెలల కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకం అమలు చేశామని అన్నారు.దేశవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా సింగరేణి కార్మికులకు కోటి రూపాయలు,కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల రూపాయల భీమా కల్పించామని అన్నారు. ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల కొందరు సామాజిక మాధ్యమాలలో అసత్యాలు ప్రచారం చేయాలని చూస్తున్నారని,దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.గతం కంటే విద్యుత్ డిమాండ్ గరిష్టంగా పెరిగినప్పటికీ నిరంతరాయ విద్యుత్ సరఫరా చేశామని అన్నారు.2031నాటికి గరిష్టంగా తెలంగాణ ప్రాంతానికి 27 వేల 59 మెగా వాట్లు,2034-35 నాటికి 31వేల 809 మెగా వాట్ల పైగా విద్యుత్ డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని , థర్మల్,సోలార్,హైడల్, పంప్ స్టోరేజ్,ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు చేస్తామని, విద్యుత్ సర్ ప్లెస్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ఉపముఖ్యమంత్రి తెలిపారు.పిఎం కుసుమ్ కింద తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు వేల మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఇందులో ప్రత్యేకంగా రాష్ట్రంలోని మహిళా సంఘాలకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రాబోయే 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీలు భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ జారీ చేశామని,వీటిలో పాల్గొనే నిరుద్యోగ యువతీ యువకులు కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గతంలో గురుకులాల కోసం మూడు కోట్ల రూపాయల కేటాయిస్తే,నేడు ప్రజా ప్రభుత్వం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణానికి బడ్జెట్లో 5వేల కోట్లు కేటాయించిందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. రామగుండం స్థానిక ఎమ్మెల్యే కోరిన విధంగా పాలకుర్తి ఎత్తిపోతల పథకం మంజూరు చేస్తామని,సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగస్తుల అంశాన్ని పరిశీలించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని, అవసరమైన చోట అదనపు ట్రాన్స్ ఫార్మర్,సబ్ స్టేషన్, విద్యుత్ పోల్స్ మంజూరు చేస్తామని,ఆర్ %డ%ఆర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. పాలకులుగా కాకుండా సేవకులుగా ప్రజలకు సేవలు అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ..గత 8 నెలల నుంచి రామగుండం అభివృద్ధి గురించి స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించారని, ముఖ్యంగా రామగుండం బీ పవర్ హౌస్ థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణం కోసం కృషి చేశారని అన్నారు. రామగుండం లోని స్థానిక ప్రజలకు ఉపాధి అందించాలని ఉద్దేశంతో 8 వేల పై చిలుకు కోట్లతో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణాన్ని మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని,ఒక నెల రోజుల లోపు100 మందికి ఉపాధి కల్పించే రూరల్ టెక్నాలజీ సెంటర్ అనే సాఫ్ట్ వేర్ సంస్థను రామగుండంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అదేవిధంగా పెద్దపల్లిలో సుల్తానాబాద్ వద్ద కూడా రూరల్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు10ఎకరాల స్థలం గుర్తించామని తెలిపారు.ప్రభుత్వ రంగంలోనే ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటుంది,అదే సమయంలో ప్రైవేటు ఉపాధి అవకాశాలు మన యువత అందుకునే విధంగా వారికి అవసరమైన శిక్షణ కల్పించేందుకు సింగరేణి ఆధ్వర్యంలో స్కిల్ సెంటర్ ప్రారభించడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారుప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశామని,సాంకేతిక కారణాల వల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని,వీటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గోదావరిఖని పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు సింగరేణి ఖాళీ స్థలాన్ని సేకరించి మొదటి సంవత్సరం 3,500డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మించి అందిస్తామని,దీనిని త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.గతంలో దివంగత నేత వైయస్సార్ హయాంలో సింగరేణి ప్రాంతంలో 20 వేల పట్టాలు పంపిణీ చేశామని, మరో 4,5 వేల మంది భూముల రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసి రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రామగుండం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో రామగుండం లోని సింగరేణి కార్మికులు పోషించిన పాత్ర ప్రత్యేకమైందని,అటువంటి రామగుండం ప్రాంతాన్ని గత పాలకులు ఆశించిన మేర అభివృద్ధి చేయలేదని,ప్రస్తుతం డిప్యూటీ సీఎం,ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి పదవికి చొరువతో భారీ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు.రామగుండం శాసనసభ్యులు కోరిన విధంగా ఈ ప్రాంతానికి త్వరలోనే అదనంగా బస్సులు కేటాయించడం జరుగుతుందని అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద ప్రభుత్వం ఇప్పటివరకు 2,500 కోట్లు ఖర్చు చేసి ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని అన్నారు. అనంతరం 211 మహిళా సంఘాలకు 23 కోట్ల 35 లక్షల 50 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను డిప్యూటీ సీఎం పంపిణీ చేశారు అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బృందం మంచిర్యాల జిల్లా పర్యటనకు బయలు దేరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,సింగరేణి చైర్మన్ ఎన్.బలరాం,ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు,గడ్డం వివేక్,గడ్డం వినోద్,ప్రేమ్ సాగర్ రావు,రామగుండం మేయర్ బంగి అనిల్ కుమార్,అదనపు కలెక్టర్ లు జే.అరుణ,జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్,ఆర్డిఓలు బి.గంగయ్య,వి.హనుమా నాయక్,సింగరేణి అధికారులు,విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోతకు గురైన చెరువును సందర్శించి, నివేదికను కోరిన చెన్నారావుపేట తాసిల్దార్ ఫనికుమార్



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 1(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలం కాల్ నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని చింతలకుంట చెరువు గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షానికి కోతకు గురైంది. ఆదివారం సమాచారం అందిన వెంటనే స్పందించిన చెన్నారావుపేట తాసిల్దార్ ఫనికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.సుమారు 20 ఎకరాల వరి పొలాల్లోకి వరద నీరు ప్రవాహం కొనసాగింది. ఒకవేళ వరద తీవ్రత పెరిగితే చెరువు కట్ట తెగే ప్రమాదం ఉందని తద్వారా సుమారు 50 ఎకరాల పైచిలుకు వరి నెలమట్టం అయ్యే అవకాశం ఉందని మండల అధికారులు తెలిపారు.

## మహాదేవపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్.**




మహాదేవపూర్(భూపాలపల్లి) సెప్టెంబరు 01(నిజం చెపుతాం న్యూస్)జిల్లా వ్యాప్తముగా ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 2 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున మహదేవపూర్ మండల ప్రజలు అప్రమత్తముగా ఉండాలని, మహదేవపూర్ తహసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరు కూడా ఇండ్లలో నుండి బయటకు రాకూడదని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరూ ఉండకూడదని, ఎవరూ కూడా గోదావరినది తీర ప్రాంతాలకు వెళ్ళకూడదని, మత్స్యకారులు చేపలు పట్టుటకు చెరువులు, వాగుల వద్దకు వెళ్ళకూడదని మరియు పశువుల మేపుటకు అడవులకు వెళ్ళకూడదని, లోతట్టు ప్రాంతాలకు ఎవరూ కూడా వెళ్ళవద్దని, మరియు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తముగా ఉండాలని తహసిల్దార్ సూచించారు.ఈ మూడు రోజుల అధిక వర్షాల దృష్ట్యా అత్యవసర సేవలకై తహసీల్దార్ కార్యాలయములో కాల్ సెంటర్ ఏర్పాటు చేయనైనది. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినపుడు మండల ప్రజలు కాల్ సెంటర్ నెంబర్. 7995005027, 9110780905 లకు సమాచారం అందించగలరని తహసిల్దార్ అన్నారు.

## జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి నర్సంపేట నిజం రిపోర్టార్ పాలడుగుల రవి



చెన్నారావుపేట మండల రిపోర్టర్ సెప్టెంబర్ 1(నిజం న్యూస్ ) రెండు తెలుగు రాష్ట్రాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరపి లేని వర్షాల వల్ల వరదలు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ప్రమాదాలు పొంచి ఉన్నందున జర్నలిస్టులు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో తెలంగాణాలో ఇద్దరు, ఆంధ్రాలో ఒకరు వరదల్లో కొట్టుకుపోయిన సంగతి మన అందరికి గుర్తు ఉండనుకుంటున్నాను. వారి కుటుంబాలను యాజమాన్యాలు , ప్రభుత్వాలు కూడా పట్టించుకోలేదు. అది గుర్తుంచుకుని న్యూస్ కవరేజి కోసం, బ్రేకింగ్ న్యూస్ ల కోసం అత్యుత్సాహంతో వెళ్ళవద్దు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు చాలా అప్రమత్తంగా ఉండాలని వారు కోరుచున్నారు

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట రిపోర్టర్ సెప్టెంబర్ 1(నిజం న్యూస్ ) నెక్కొంద మండలంలోని వెంకటాపూర్ గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్ వరద ప్రవాహంలో సుమారు 45 మంది ప్రయణికులు చిక్కుకోగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ప్రయాణికులను లారి సహాయంతో సురక్షిత ప్రదేశానికి తరలించి వారికి బోజన ఏర్పాటు మరియు ఒక పాఠశాలలో వారికి వసతిని దగ్గరుండి ఏర్పాటు చేసిన గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరియు జిల్లా కలెక్టర్ మరియు కమిషనర్ మరియు ఆర్డివో ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకి వెళ్లొద్దు అని సూచించారు

## ఎల్లంపల్లి అన్ ప్రాజెక్టును సందర్శించిన మంచిర్యాల డీసీపీ



రామగుండం సెప్టెంబరు 1, నిజం న్యూస్. రామగుండం పోలీస్ కమిషనరేట్ లోని, మంచిర్యాల డీసీపీ,ఏ. భాస్కర్ ఐపిఎస్, ఆదివారం ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి అక్కడ బందోబస్తు చర్యలు మరియు ప్రస్తుత నీటి ప్రవాహం వివరాలు ప్రాజెక్ట్ వివరాలు గురించి తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి దిగువకు1.44 లక్షల క్యూ సెక్ ల వాటర్ విడుదల చేయడం జరుగుతుంది.కావున దిగువ ఉన్న ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపిఎస్ అధికారులకు సూచించారు.పొంగుతున్న వాగులు,నిండి ఉన్న చెరువు వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,నీటి ప్రవాహం ఉన్న వంతెనలు,రోడ్ల వద్ద రాకపోకలు నిలిపి వేయాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని,వరద నీరు వచ్చే లోతట్టు ప్రాంతాలలోని గ్రామాలను గుర్తించి అవసరమైన మేర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు.డీసీపీ వెంట హాజీపూర్ ఎస్ఐ,గోపతి సురేష్ ఉన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

**- రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్**



సిరిసిల్ల, సెప్టెంబర్ 1(నిజం చెపుతాం )భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని జిల్లా ఎస్పీ గారు శనివారం సాయంత్రం ఒక ప్రకటనను విడుదల చేశారు.రాగల 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయాడం జరిగిందని, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రాకూడదని ఎస్పీ గారు తెలిపారు.పోలీసు యంత్రాంగం,%ణ=ఖీ% బృందం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని,అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,నర్మాల ఎగువ మానేరు మత్తడి దుంకుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఎగువ మానేరు డ్యామ్ ను చూడడానికి ఎవరిని అనుమతించడం లేదని అన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళరాదని హెచ్చరించారు. జలాశయాలు, చెరువులు,వాగుల ,ప్రాజెక్టు ల వద్దకు మత్స్యకారులు,ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదన్నారు రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని ,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని,వైర్లను గానీ చేతులతో తాకవద్దని తెలిపారు చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదని సూచించారు స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ప్రతి పోలీస్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు, కుంటల అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని , ప్రత్యేక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరని,వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి , గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండని సూచించారు.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

## బీజేపీ ఓబిసి మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గడ్డం ఆంజనేయులు నియామకం



నర్సంపేట రిపోర్టర్ సెప్టెంబర్ 1(నిజం న్యూస్) నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన గడ్డం ఆంజనేయులు గత 35 సంవత్సరాల నుండి ఒకే పార్టీని పట్టుకొని పాకులాడిన ఇప్పుడు సరైన గుర్తింపు లభించిందని సంతోషం వ్యక్తం చేశారుభారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నన్ను నియమించిన ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ జాతీయ నాయకులు గరికపాటి మోహన్ రావు , జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ . జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీనివాస్ కి ధన్యవాదములు నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.

## జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లు మరమ్మతు చేపడుతున్న 1వ వార్డు కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం



నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 1(నిజం న్యూస్ ) నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం కారణంగా1వ వార్డు లోని సి పి ఐ మరియు సి పి ఎం నిరుపేద గుడిసె వాసుల ఇండ్లలోకి నీళ్లు వెళ్తున్నాయి అని గుడిసేవాసుల దగ్గరికి వెళ్లి మాట్లాడడం జరిగింది అని వారు అన్నారు. రాత్రి నుంచి భారీ వర్షం కారణంగా ఇళ్లలోకి నీళ్లు పోవుచున్నాయని సమాచారం తెలవడంతోనే మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చి ప్రస్తుతం వరద నీరు వెళ్ళిపోయే విధంగా మరమ్మతులు చేయించడం జరిగింది.ఆ నిరుపేద గుడి సేవాసులు మిషన్ భగీరథ పైప్లైన్ వాటర్ వస్తలేవు అని చెప్పడం జరిగింది ..మాకు ఒక రెండు బోరింగ్ కావాలని కోరడం జరిగింది ..దాన్ని కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లి చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.మున్సిపల్ చైర్ పర్సన్ నిర్లక్ష్యం మరియు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి కారణంగానే మీకు ఈ తిప్పలు తప్పడం లేదు అని వార్డు ప్రజలకు స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం వారికీ తెలియచేశారు.

## ఎల్ఓసి మంజూరు చేయించిన కెకె మహేందర్ రెడ్డి

ముస్తాబాద్, సెప్టెంబర్1, (నిజం చెపుతాం) ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన లచ్చిగారి హరిబాబు సన్ ఆఫ్ అశోక్ అనారోగ్య సమస్యతో బాధపడుతు గత 9 రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలియగానే సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి వెంటనే స్పందించి పోన్నం ప్రభాకర్ గౌడ్, ఆది శ్రీనివాస్ గార్ల సహకారంతో 2,25,000 ఎల్ఓసిని ఇప్పించడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి వెంటనే సహాయం అందించిన కేకే మహేందర్ రెడ్డికి, ఆది శ్రీనివాస్ కి, పోన్నం ప్రభాకర్ గౌడ్ కి తోట ధర్మేందర్ జంగ రాజు, బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.30, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.8898/CMRF-LOC/2024, Dated:31-08-2024

To
The Director,
M/s Nizams Institute of Medical Sciences Punjagutta Hyderabad(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s Nizams Institute Of Medical Sciences Punjagutta Hyderabad(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP, dt.:30-08-2024

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Sri L. Haribabu, S/o Sri L. Ashok, H.NO.6-77, Pothgal, Mustabad, Rajanna Siricilla. Pin- 505404 to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,25,000/-(Rupees Two Lakh Twenty Five Thousand Only).

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
Sri Srinivas Aadi , Hon'ble Vemulawada - Govt WHIP
Sri L. Haribabu, S/o Sri L. Ashok, H.NO.6-77, Pothgal, Mustabad, Rajanna Siricilla. Pin- 505404

# వరద నీటి ప్రవాహంలో ఏడు కిలోల చేప లభ్యం

## - వాకిటి శ్రీధర్ మత్స్య సహకార సంఘం సలహాదారులు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్



వనపర్తి బ్యూరో 02 సెప్టెంబర్ (నిజం న్యూస్): వరదలో వచ్చిన 7 కిలోల చాప తో వాకిటి శ్రీధర్ మత్స సహకార సంఘం సలహాదారు ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంపులు పొంగిపొర్లుతున్న వేళలో స్థానిక వనపర్తి పట్టణంలోని జరిపోతుల వాగులో వరదనీటి ప్రవాహాల్లో ఉండే కోటి శివ వలవిసరగా ఏడు కిలోల చాప లభ్యమయింది దీనిని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మత్స్యకార సంఘం సలహాదారునికి చూయించారు అక్కడ వచ్చినటువంటి పాదచర్ల అందరు కూడా చేపను చూసి ఆనందం వ్యక్త చేశారు లివరదలో వచ్చిన 7 కిలోల చాప తో వాకిటి శ్రీధర్ మత్స సహకార సంఘం సలహాదారు ఇటీవల రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంపులు పొంగిపొర్లుతున్న వేళలో స్థానిక వనపర్తి పట్టణంలోని జరిపోతుల వాగులో వరదనీటి ప్రభావాల్లో ఉండే కోటి శివ వలవిసరగా ఏడు కిలోల చాప లభ్యమయింది. దీనిని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ మత్స్యకార సంఘం సలహాదారునికి చూయించారు అక్కడ వచ్చినటువంటి అందరు కూడా చేపను చూసి ఆనందం వ్యక్త చేశారు.

# మున్నూరుకాపు సంఘం నూతన కమిటి ఎన్నిక అధ్యక్షులుగా పాదం దుబ్బస్వామి



వెల్గటూర్ సెప్టెంబర్ 01(నిజం చెపుతాం ) మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా పాదం దుబ్బ స్వామి ఉపాధ్యక్షులుగా సతీష్, రాజన్న కోశాధికారిగా మహేష్ ప్రధానకార్యదర్శిగా భూమయ్య సంయుక్త కార్యదర్శిగా హరి ప్రశాంత్,ఆర్గనైజింగ్ కార్యదర్శిగా లింగయ్యను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు పాదం దుబ్బ స్వామి మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాలను పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యే



## - విద్యార్థినీయులకు నాణ్యమైన విద్య ,భోజనం అందించాలి
## - ఎంపీ డాక్టర్ మల్లురవి

వనపర్తి బ్యూరో 02 సెప్టెంబర్ (నిజం న్యూస్) : వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో గల కస్తూర్బా గాంధీ విద్యాలయాలను ఆదివారం ఎంపీ డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులతో, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలల్లోని సమస్యలను తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపడతామని విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనాలను అందించాలని వారు అధ్యాపకు సూచించారు.

# అధికారులు అందుబాటులో ఉండాలి కలెక్టర్ ఆశిష్ స%శీ%గ్వాన్



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెపుతాం సెప్టెంబర్ 1 : రాష్ట్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. ఆదివారం నిజాంసాగర్ మండలంలోని నాగమడుగు లోలెవెల్ బ్రిడ్జి పై ఉధృతంగా ప్రవహిస్తుండడంతో దాన్ని పరిశీలించడానికి వచ్చారు. నిజాంసాగర్ మండల పరిధిలోగల లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా ఉండే విధంగా అధికారులు ముందస్తుగానే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# ఉప్పల్ శిల్పారామం వేధిక గా ప్రపంచ రికార్డు నెల కొల్పే రావణ కృత శివ తాండవ స్తోత్రం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1,( నిజం న్యూస్)ఉప్పల్ శిల్పారామం వేధికగా ఇండియన్ కర్ణాటకి మ్యూజికల్ డాన్స్ అకాడమీ(ఐసిఎండిఏ ) సారధ్యంలో ప్రపంచ రికార్డును నెల కొల్పే మేఘా ప్రత్యేక కార్యక్రమాన్ని సోమవారం సెప్టెంబర్ 1 సాయంత్రం 5 గంటలకు ఐసిఎండిఏ అధ్యక్షులు సంగీత కళానిధి కన్యా కుమారి, ఫౌండర్ నాధ బ్రహ్మ ఈ .ఆర్ జనార్ధన్, స్టేట్ కో- అర్డినేటర్,హైదరాబాద్ ఇన్ చార్జీలు ఉమామహేశ్వరి, అరుణ శ్రీనివాస్, భవాని విజయ్ తెలిపారు. ఈ మేఘా ఈవెంట్ కు విశిష్ట అతిధులుగా కేంద్ర సంగీత అకాడమి అవార్డు గ్రహిత,సంగీత నాటక అకాడమి చైర్ పర్సన్ ప్రో. అలేఖ్య పుంజాల, ప్రముఖ గాయకులు సంగీత రత్నాకర యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డాన్స్ డిపార్టు మెంట్ డివిఎస్ శాస్త్రి, జయలక్ష్మీ అయ్యగారి, ప్రో. అయ్యగారి సోమ సుందరం, తదితరులు హాజరయ్యారు .రావణ కృత శివ తాండవ స్తోత్రం' అనే కార్యక్రమం ఆదివారం ఒకటవ తేదీనా ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ పుణ్య క్షేత్రం కాశీ నుంచి ప్రారంభమవుతుంది అలాగే అన్ని దేశాలలో అదే సమయంలో హైదరాబాద్ మహానగరం ఉప్పల్ శిల్పారామం నుంచి కూడా ప్రపంచ వ్యాప్తంగా ఒకే సమయంలో దాదపుగా 700 నుంచి 800 వరకు వివిద రకాల కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు, కూచిపూడి, భరత నాట్యం, సింగర్స్, వాయిద్యం,వీణా,కీ బోర్డు, వాయొలీన్, చిత్ర కారులు తదితరులు అనేక మంది కళకారులు ఈ ఈ వెంట్లో పాల్గొన్నారు, అనంతరం సన్మానాలు ఏర్పాటు చేయడం జరిగింది, పాల్గొన్న కళాకారులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగిందని హైదరాబాద్ ఇంచార్జ్ అరుణ శ్రీనివాస్ భవాని విజయ్ లు తెలిపారు,

# సోమవారం ప్రజావాణి రద్దు

## - జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దు
## - అధికారులందరూ స్థానికంగా అందుబాటులో ఉండాలి
## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ



సిరిసిల్ల, సెప్టెంబర్ 1(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్నీ జిల్లా ప్రజలు గమనించాలని కోరారు.భారీ వర్షాలు కురుస్తున్నాయని జాలర్లు చేపల వేటకు వెళ్లవద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న రోడ్లు, వంతెనలపై నుంచి వాహనదారులు వెళ్లకూడదని సూచించారు. ఆయా శాఖల అధికారులు అందరూ స్థానికంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# వరద ఉధృతి ప్రాంతాలను పరిశీలించిన ప్రభుత్వ విప్



కోనరావుపేట, సెప్టెంబర్ 1(నిజం చెపుతాం)గత రెండు రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు లోనికి ఎగువ నుండి భారీగా వరదనీరు చేరడంతో మత్తడి దూకి మూలవాగు ఉధృతంగా ప్రవహించడంతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఏఎస్పి శేషాద్రిని రెడ్డితో కలసి వరద ఉధృతిని పర్యవేక్షించారు.అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంటు స్థంభాలను, వైర్లను, విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. చెరువులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్ళద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్ళాలన్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం నిన్నటి రోజు నుంచే ఆయా జిల్లాల కలెక్టర్లకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.వరద ఉధృతి కారణంగా నష్టపోయిన రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు.. నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని తెలిపారు.

# అభివృద్ధికి నిదర్శనం చంద్రబాబు -తీగల శేఖర్ గౌడ్




సిరిసిల్ల, సెప్టెంబర్ 1(నిజం చెపుతాం)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి సీఎంగా ప్రమాణం చేసి నేటికీ 29 సంవత్సరాలు పూర్తి చేసుకొని 30వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆదివారం రోజున సిరిసిల్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తీగల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబు 1995 సెప్టెంబర్ 1న తొలిసారి ఏపి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసారని నేటితో 29సంవత్సరాలు పూర్తియ్యాయని అన్నారు.నాలుగున్నార దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలురాళ్లు అందుకున్నారు.28 ఏళ్లకు ఎమ్మెల్యే,30ఏళ్లకు మంత్రి,45ఏళ్లకు సీఎం అయ్యారు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి,తెలుగు ప్రజల అభివృద్ధికి కొత్త దిశలో మార్గదర్శకత్వం వహించారని తెలిపారు.ఆర్థిక సాంకేతిక,రైతు సంక్షేమం,మరియు విద్యా రంగాల్లో ఆయన ప్రవేశపెట్టిన విధానాలు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచారన్నారు.ఆయన దూరదృష్టితో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాతున్నాయని ఈరోజు ఆయన నాయకత్వం,విజన్,మరియు ప్రజల పట్ల ఉన్న గౌరవం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు.ప్రస్తుతం 74 ఏళ్ళ వయసులో నాలుగోసారి సీఎంగా బాత్యతలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి,బింగి వేంకటేశం,మిద్దె ప్రకాశ్,తుమ్మనపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చేతిరాతలో స్టేట్ బెస్ట్ స్కూల్ అవార్డు పొందిన నవత




చందుర్తి సెప్టెంబర్1(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం స్కూల్ 'లుసిడ' చేతి వ్రాతలో ఒక్కగానొక్క స్టేట్ బెస్ట్ స్కూల్ అవార్డును పొందింది. గత ఆగస్టు 5వ తేదీన లుసిడ రాష్ట్ర స్థాయి చేతివ్రత పోటీలలో దాదాపు నాలుగు వేల మంది పాల్గొనగా నవత విద్యాలయం నుండి పాల్గొన్న ఎనిమిది మంది టీచర్లకు గాను ఇద్దరు సూపర్ ఎయిట్,ఇద్దరు స్టేట్ ర్యాంక్, నలుగురు స్కూల్ లెవెల్ ర్యాంకులు సాధించగా ఆదివారం హైదరాబాదులోని ఎస్కేఎం స్కూల్లో అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా లూసిడా హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ మీరజ్ అహ్మద్ మాట్లాడుతూ తన 15 సంవత్సరాల అనుభవంలో ఒక పాఠశాల నుండి పోటీలో పాల్గొన్న అందరూ వివిధ స్థాయిలలో విజయం సాధించడం ఇదే మొదటిసారి అని అన్నారు. అంతేకాకుండా నవత విద్యాలయం పాఠశాల ఒక్కటి మాత్రమే స్టేట్ బెస్ట్ స్కూల్ అవార్డు పొందడం సంతోషకరమని అన్నారు. ఈ సందర్భంగా ఎస్కేయం పాఠశాల కరస్పాండెంట్ లవకుమార్, మీరజ్ అహమ్మద్ లు నవత విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజుకి అవార్డుని అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య కుటుంబానికి రూ.32 వేల ఆర్థిక సహాయం అందించిన కడ్తాల్ బిఆర్ఎస్ నాయకులు



కల్వకుర్తి కడ్తాల్ సెప్టెంబర్ 01 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కడ్తాల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో ఇటీవల చనిపోయిన పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ కళ్యాణం మల్లయ్య దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు మండల ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకున్నారని ప్రజల కష్టాలను విన్నపాలను ఓర్పుగా విని తనదైన రీతిలో ఎలాంటి ఎంతటి సమస్యనైనా ఇరువురిని ఒప్పించి సమస్య పరిష్కారానికి కృషి చేసే వారిని మండల ప్రజలతో అవినాభావ సంబంధం ఏర్పరచుకున్న ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మల్లయ్య అని హెడ్ కానిస్టేబుల్ విధి నిర్వహణలో గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన మల్లయ్య గారు మంచి వ్యక్తి అని తెలిపారు. వారు చేసిన సేవలు నెమరు వేసుకొని వారి కి ఘన నివాళులర్పించారు అదేవిధంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు అదేవిధంగా కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ తరఫున 32 వేల రూపాయలు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు భవిష్యత్తులో కూడా మా పార్టీ తరపున, వ్యక్తిగతంగా మీకు ఎలాంటి సమస్య ఉన్న మేము ఉన్నాము అన్న విషయం మర్చిపోవద్దని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రంగనాథ్, సీ.ఐ శివప్రసాద్, ఎస్సై వరప్రసాద్, మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, వైస్ ఎంపీపీ ఆనంద్ ,మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహ రెడ్డి, శారదా, బిచ్య,మాజీ డైరెక్టర్ లాయక్ అలీ,నాయకులు జహంగీర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బరితెగించిన బడా రైతు.. ఇబ్బందుల్లో కాలనీవాసులు దెబ్బతింటున్న ప్రభుత్వ భవనాలు




(నిజం న్యూస్) పెద్దమందడి మండలం సెప్టెంబర్1 వెల్టూరు గ్రామంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొన్ని కాలనీల రోడ్లపై నీరు ప్రవహిస్తూ ఉంది. లోతట్టు ఇళ్లలోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇదిలా ఉండగా కొందరు చింతల కుంట చెరువు తూమును విడవడమే కాకుండా ఇంకా ఎక్కువగా గండి చేసినారు.దాంతో లోతట్టు ప్రాంతమైన హరిజనవాడ, పక్కనే ఉన్న అంగన్వాడి, ప్రాథమిక పాఠశాల పల్లె దావఖాన మరియు పశు వైద్యశాల లోకి నీరు వచ్చి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. బడి ముంగిట పల్లె దావఖాన ముంగిట నీరు నిలవడంతో విద్యార్థులు, రోగులకు తీవ్ర అంతరాయం కలగుతుంది.. గత సంవత్సరం కూడా ఇలాగే చేశారు. అధికారులు గ్రామ పెద్దల ఉదాసీనతతో చింతలకుంట చెరువు లోని ఓ బడా రైతు బరితెగించి మరి ఇది చేస్తున్నాడు...సంబంధిత అధికారులు స్పందించి, చెరువు తూము మూసివేయాల్సిందిగా కాలనీవాసులు కోరుతున్నారు

# ఎమ్మెల్సీ కోదండరాం ఆత్మీయ పౌర సన్మాన పోస్టర్ ఆవిష్కరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 1( నిజం న్యూస్)తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి సభ్యుడుగా ఎన్నికైన సందర్భంగా ఈనెల 4న ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం. నరసయ్య వెల్లడించారు. ముషీరాబాద్ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ కోదండరాం కు సన్మానం అంటే తెలంగాణ సమాజానికి సన్మానం చేసినట్లుగా భావిస్తూ సన్మాన సభ ఏర్పాటు ఈ సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దేవాలయం నుంచి ఇందిరా పార్క్, బీమా మైదానం,అశోక్ నగర్, గాంధీ నగర్ ,ఆర్టీసీ క్రాస్ రోడ్స్ మీదుగా భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ర్యాలీ వెళ్లే దారి పొడవునా పౌర సమాజం కోదండ రాముకు స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ర్యాలీలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నామైన బతుకమ్మ, బోనాలు కోలాటం, డోలు, గిరిజన ఆదివాసి ప్రదర్శనలు ఉంటాయని నరసయ్య పేర్కొన్నారు. ముషీరాబాద్ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ ,బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు గుండెల్లి రవీందర్ యాదవ్ ,కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్ అడిగుమెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, ముషీరాబాద్ అసెంబ్లీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య ,నగర ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, మానేపల్లి లక్ష్మణ్ ,నాయకులు నగేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలి

### - హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ తెల్లూరి చిన్న ఏసు



సత్తుపల్లి 1.9.2024.(నిజం చెప్తా న్యూస్) ఖమ్మం జిల్లాలో కురుస్తున్న వంటి అకాల వర్షం కాల సీజన్ లో మన ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు చాలా జాగ్రత్త ఉంచుకోవాలి లేని పక్షంలో వైరల్ ఫీవర్ డెంగ్యూ ఫీవర్ లు సీజనల్ వ్యాధులు మలేరియా టైఫాయిడ్ వచ్చి మన కుటుంబాలు ఆర్థికంగా నష్ట ం చేస్తాయని చిన్న యేసు సూచించారు దేశవ్యాప్తంగా ఉన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సోదరీ సోదరీమణులకు ఆరోగ్య విషయంలో పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పాలి అదేవిధంగా వర్షాకాలం చేత ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేడి నీళ్లు తాగాలి బయట ఫుడ్ తినకూ తగిన జాగ్రత్తలు వహించాలి లేని పక్షంలో చాలా ఇబ్బందు లు ఎదుర్కోవలసి వస్తుందని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న యేసు తెలియజే స్తున్నారు

## ఎడతెరిపి లేని అకాల వర్షాలు వల్ల చెరువులు వాగులు జల దిగ్బంధన



ఖమ్మం జిల్లా లో సత్తుపల్లి కాంసెన్సీ (నిజం చెప్తా న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షం వల్ల బిల్లుపాడు నుండి రామచంద్రపురం గూడూరు కల్లూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు కి బ్రిడ్జి ఉన్న పోయే పరిస్థితి లేక ప్రయాణికులు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు బిల్లుపాడు రామచంద్రాపురం మధ్యలో ఉన్న ఏరు గత మూడు రోజుల నుండి పొంగిపొర్లుతుంది ఇంచుమించు ఒక ముప్పై అడుగు లోతులో నీరు ప్రవహిస్తుంది అందుచేత గ్రామంలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ సిబ్బంది నీరు ప్రవహించే వైపు ప్రజలను ప్రయాణికులను వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులను కోరుచున్నాము అదేవిధంగా రామచంద్రపురం గ్రామపంచాయతీ సిబ్బంది కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి వర్షాకాలం చేత గ్రామంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అందుచేత పరిసర ప్రాంతాలు చాలా పరిశుభ్రంగా ఉంచాలని కోరుచున్నాము అదేవిధంగా గ్రామ సెక్రెటరీ గారు దోమల మందు మరియు నీటి గుంతలు కాడ బ్లీచింగ్ చెల్లించాల

## కుండ పోత వర్షం.... ఎటు చూసినా జలమయం..



చర్ల సెప్టెంబర్ 1( నిజం న్యూస్) బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోని కారణంగా మూడు రోజులుగా ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వానలకు ఎటు చూసినా జలమయం రోడ్లపై వరద నీరు ప్రవహిస్తోంది లోతట్టు ప్రాంతాలవరి పంట పొలాలు నీట మునిగిపోయాయి..మిర్చి నారుమడులు నేలకొరిగాయి. శనివారం సాయంత్రం నుండి ఆదివారం ఉదయం వరకు కుండపోత వర్షం కురిసింది. గుంపెనగుడెం. దండుపేట ప్రధాన రహదారిపై భారీ వృక్షం పడిపోవడంతో నానా ఇబ్బందులు పడ్డారు ఈ అల్పపీడనం ఇంకా కొనసాగితే రైతులు భారీ గా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## కొమరం భీమ్ విద్యార్థి నిలయానికి వితరణ..



చర్ల సెప్టెంబరు 1( నిజం న్యూస్) కొమరం భీం విద్యార్థి నిలయం కిని కీ,శే, నల్లూరి పుల్లయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు నల్లూరి పాండురంగ కుటుంబ సభ్యులు ఆదివారం 100%ఎస్ట్ర% లా బియ్యం విద్యార్థులకు పెన్నులు పెన్సిల్స్ ఎరేజర్స్ చాక్మర్ బిస్కెట్లు పంపిణీ చేశారు వారి తండ్రి గారి జ్ఞాపకార్థం మూడు సంవత్సరాలుగా కొమరం భీమ్ విద్యార్థిని నిలయానికి వితరణ అందజేస్తున్నట్లు తెలిపారు. వారికి వారి కుటుంబ సభ్యులకు నిలయ సమితి సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు సహ ఉపాధ్యక్షులు జవ్వాది మురళి సహకోశాధికారి ప్రవీణ్ గారు ప్రాంత సహ మహిళా ప్రముఖ పెద్దాడ ఆశాలత చర్ల ప్రఖండ ప్రముఖ గొంది శోభన్ పాల్గొన్నారు

## తాలి పేరు ప్రాజెక్టుకు భారీ వరద నీరు...

### - 25 గేట్లు ఎత్తివేత.. 40.962 క్యూ చెక్కుల నీరు విడుదల



సెప్టెంబర్ 1( నిజం న్యూస్ ) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడని ద్రోనితో ఎడతెరపు లేకుండా కురుస్తున్న వానలకు మండలంలోని పెద మెడిసి లేరు మధ్య తరహా ప్రాజెక్టుకు చతిస్గడ్ దండకారణ్యంలోని వాగుల గుండా ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకుంది ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై 25 గేట్లను ఎత్తివేసి 40.962 క్యూ చెక్కుల నీరును దిగువ ప్రాంతానికి విడుదల చేసినట్లు డి ఈ తిరుపతి. ఈఇలు ఉపేంద్ర. శ్రీనివాస్ తెలిపారు దీంతో తాలిపేరు పర్వల్లు తొక్కుతోంది.

## సీతారామ ప్రాజెక్ట్ కాలువకు గండి భారీగా పంట నష్టం



ములకలపల్లి, సెప్టెంబర్,01,(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లో ములకలపల్లి మండలం వి.కె రామవరం సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ దగ్గరలోని సీతారామ ప్రాజెక్టు కాలవ కొత్తూరు పరిధిలోని గండి పడింది. భారీ వరదలకు ప్రాజెక్టు కాలువ కట్ట తెగి పో ప్రాంతాలకు వెళ్తుంది ఇట్టి దిగువన సుమారు 45 నుంచి 50 ఎకరాలు పైచిలుకు వరి పత్తి ఇతర పంటలు వేసి రైతులు సాగు చేస్తా ఉన్నారు. కాలువ గండితెగడంతో వరద ఉధృతికి పంటలు కొట్టుకుపోయి ఇసుక మేటలు కూడా ఏర్పడటం జరిగింది. ఇట్టి పంపు హౌస్ నిర్మాణాన్ని గత నెల రోజుల కిందటే గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ప్రారంభించారు కానీ నెల రోజులలోనే కాల్వ గండిపడి తెగిపోవటంతో కాల్వకు ఇరు ప్రక్కల ఉన్నటువంటి అనేక ఆదివాసి గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కువ భాగం ఏజెన్సీలో ఉన్న నీటిని మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారని ఇట్టి ప్రాజెక్టు వలన అనేక ఆదివాసీల భూములు నా కోల్పోయారని కానీ గతంలో భూమి సేకరించేటప్పుడే సరైన షర్ట్ నిబంధనలను పాటించకుండా సరైన నష్టపరిహారం ఇవ్వకుండా తూతూ మంత్రంగా సేకరించి వదిలిపెట్టి ఉన్నారని,కనీస నిబంధనలను పాటించలేదని, భూములు ఇచ్చినవారికి ఎటువంటి ఉపయోగం లేదని ఇది ఎక్కువ మైదాన ప్రాంతాలకు నీరు ఉపయోగపడుతుందని ఏజెన్సీ యొక్క నీటి వనరుల సంపదను పథకం ప్రకారంగా అన్ని రకాల రాజకీయ పార్టీలు కుహనా రాజకీయ పథకంతో తరలించారని ఇప్పటివరకు కూడా సరైన నాణ్యత లేకుండా చేసి ఉన్నారని గతంలో కూడా ఈ ప్రాంతంలో కాలువ గండిపడి తెగిపోయి ఉన్నదని కానీ అప్పట్లో కూడా ఆదివాసి సేన ఆధ్వర్యంలో అనేక వినతులు అనేక అధికారులకు తెలియజేసినప్పటికీ కూడా స్పందన కరువైందని నేడు సీతారామ ప్రాజెక్టు పేరుతోటి జలతిప్పండం అనే భయంతోటి ఆదివాసులు బిక్కుబిక్కుమంటూ బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇది మొత్తం ఆదివాసీలను హక్కులను చట్టాలను అంతం చేయటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలో భాగమేనని అందుకనే సరైన చట్ట నిబంధనలను పాటించకుండా అభిప్రాయాలను గౌరవించకుండా సీతారామ ప్రాజెక్టు నిర్వహించటం జరిగిందని వారు ఆరోపించారు. నేడు ఆదివాసీలు పోలవరం అనే జలదిగ్బంధంలో అన్ని పోయి కనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడటానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుహన ఆలోచన విధానాలే కారణమని వారు ఆరోపించారు. ఇప్పటికైనా యంత్రాంగం సరైన పద్ధతిలో నిలుపుదల చేసి ఏజెన్సీ ప్రాంతానికి నీటి సౌకర్యం కల్పించి సస్యశ్యామలం చేయడానికి శక్తివంతం లేకుండా కృషి చేయాలని వారు అన్నారు. త్వరలో ఆదివాసి సేన ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే ఈ రకంగా నష్టపోతం ఈ సంపద నీటి సంపద ఎటు పోతుంది ఎవరికి దక్కుతుంది దీనిలో లబ్ధిదారులు ఎవరు ఉన్నారు కేంద్ర భూ సేకరణ చట్టం విరుద్ధంగా ఉన్నదని తదితర సంబంధించిన విషయాలు కూడా ప్రజలలో తీసుకువెళ్లి వివరిస్తామని వారన్నారు.

## తిరుమల కుంట లో బొడ్రాయికి మహిళలు బోనాలు సమర్పించారు



అశ్వరావుపేట, సెప్టెంబర్-01,(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం పరిధిలోని తిరుమలకుంటలో బోనాలు జాతర మహిళలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో మహిళలు బోనాలు ఎత్తి నాభిసిల(బొడ్రాయి)కి నీళ్లతో శుభ్రపరచి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ శివారులో ఉన్న ముత్యాలమ్మ తల్లి కి బోనాలు సమర్పించారు. రకరకాల పిండి వంటలు, పాలతో పయసాన్ని చేసి గ్రామ దేవతలకు సమర్పించారు. మహిళలు తమ కోరిన కోర్కెలు తీర్చేందుకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్



సెప్టెంబర్ 1(నిజం చెపుతాం న్యూస్) వైరా వైరా నియోజకవర్గ పరిధిలోని సూళ్లూరుపాడు మండలం లో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి మరో రెండు రోజులపాటు ఇదే విధంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది ఈ నేపథ్యంలో ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ కోరారు బంగాళాఖాతంలో అల్పపీడనం దృష్ట్యా మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది ప్రజలు అత్యవసరమైతేనే, తప్పని పరిస్థితుల్లో అయితేనే ఇళ్లలో నుంచి బయట రావాలని అన్నారు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి ఈ సమయంలో వాగులను, వంకలను దాటే ప్రయత్నం అసలు చేయవద్దని కోరారు అంతేగాక శిథిలమైన, దెబ్బతిన్న ఇల్లు,పూరి గుడిసెల్లో నివసించే వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు కరెంటు స్తంభాలు,కరెంటు తీగల వద్ద, ఇళ్లలో కరెంట్ విషయంలో కూడా ప్రజలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై కోరారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణే మా ధ్యేయం

### - సిపిఎస్ టిఈ ఏటీఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్..




మాడ్గుల సెప్టెంబర్ 01 (నిజం చెపుతాం) :భూ కంపం వచ్చినా ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాత పెన్షన్ సాధనే ధ్యేయం గా సిపిఎస్ అంతం కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని భాగస్వామ్య పింఛను పథకం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాచన రఘునందన్ స్పష్టం చేశారు.భారీ వర్షం సైతం లెక్క చేయక ఆదివారం నాడు ఆయన హైదరబాద్ అసెంబ్లీ వద్ద ఉన్న గన్ పార్క్ లో అమర వీరుల స్తూపం వద్ద సిపిఎస్ అంతం మా పంతం అంటు నినదించారు.దశాబ్ద కాలంగా సిపిఎస్ ను రద్దు చేస్తాం అని ఆయా రాజకీయ పార్టీలు ఉద్యోగ,ఉపాధ్యాయ లోకానికి హామి ఇస్తూ పబ్బం గడుపుకుంటున్నాయే తప్ప ఆచరణ లో మీన మేషాలు లేకిస్తున్నాయనీ అవేదన వ్యక్తం చేశారు.పాత పెన్షన్ సాధన ఓ యజ్ఞం,యాగంలా పరిణమించిందనీ రఘునందన్ అభిప్రాయ పడ్డారు.దేశ వ్యాప్తంగా కోటి మంది ఉద్యోగులు న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు కోసం ముక్త కంఠం తో ఘోషిస్తున్నారని మాచన రఘునందన్ వివరించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షంలోనే తడుస్తూ అమర వీరుల స్తూపం వద్ద కూర్చున్నారు.సాధనా శూరత్వం కలిగి ఉంటేనే పాత పెన్షన్ పునరుద్ధరణ సాధ్యం అని రఘునందన్ అభిప్రాయపడ్డారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఎంపీడీవో శైలజ రెడ్డి.

మహేశ్వరం, ఆగస్టు 31 నిజం, న్యూస్ ప్రతినిధి:రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో శైలజ రెడ్డి తెలిపారు. ఆదివారం భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా మండలంలోని పలు గ్రామాలను, చెరువులు, కుంటలను ఆమె సందర్శించారు. అనంతరం కోళ్ల పడకల లోని పత్తై సాగర్ చెరువు మత్తడి దుంకడాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు చెరువుల కుంటల వద్దకు వెళ్ళొద్దని ఆమె సూచించారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని ఆమె సూచించారు. చేపలు పట్టేవారు చెరువులు కుంటల వద్దకు వెళ్లకుండా దూరంగా ఉండాలని అన్నారు. కరెంటు వైర్లు, ఇనుప స్తంభాల దగ్గరకు వెళ్లకుండా ఉండాలని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్ల నుండి కొన్ని రోజుల వరకు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆమె ప్రజలకు సూచించారు. ప్రజలు చూడడానికి చెరువులు, కుంటల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడవద్దని ఆమె సూచించారు.

## వైభవంగా నందీశ్వరుడి అభిషేక మహోత్సవం

### - సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి తరలివచ్చిన భక్తులు

భద్రాచలం సెప్టెంబర్ 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:శ్రావణ మాస కృష్ణపక్ష త్రయోదశి సందర్భంగా పట్టణంలోని జూనియర్ కాలేజీ సెంటర్ లో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నందీశ్వరుడికి వైభవంగా అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. కార్తీక మాస ముగింపు సందర్భంగా నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు వెంకటరత్నం ఆధ్వర్యంలో అశేష సంఖ్యలో హాజరైన భక్తజనం సమక్షంలో గోవుపాలుతో పాటు పసుపు కుంకుమ గంధం విభూది మిశ్రమం కలిగిన జలంతో అభిషేకించి భక్తుల సహస్ర గోత్రనామ లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ వారు అందించగా ఆలయ అర్చకులు భైరవ పట్ల వీర వెంకటరత్నం ఆచార్యులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని పూజించిన భక్తులకు సకల సంతోషాలు శుభాలు కలుగుతాయని అన్నారు.

## రేషన్ డీలర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందించాలి

### - రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు.



భద్రాచలం సెప్టెంబర్ 1 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ఊకే శేఖర్ రావు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులతో డీలర్స్ కు గౌరవ వేతనం సాధన కొరకు భవిష్యత్తు కార్యాచరణ పై మొరంపల్లి బంజారా, బూర్గంపహాడ్ మండలం లో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఊకే శేఖర్ రావు రేషన్ డీలర్స్ తో మాట్లాడుతూ రేషన్ డీలర్లకు గౌరవ వేతనం 30 వేలు అందించాలి మరియు ప్రతి ఒక్క డీలర్స్ కు ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ఎల్ . దేవుసింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బి.సాయి కౌశిక్, భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బి.సందీప్, భద్రాచలం మండల అధ్యక్షురాలు చిన్నక్క, జిల్లా కోశాధికారి బి. బాలు, ప్రచార కార్యదర్శి వి. వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, ముత్యాల రావు, వెంకటేశ్వర్లు, సోమ్మమ్మ, నాగేశ్వరావు, భాగ్యమ్మ, ఈశ్వరమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి



భద్రాచలం సెప్టెంబర్ 1(నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండాకురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి తెలిపారు.ఎవరు కూడా అనవసరంగా పొంగిపొర్లుతున్న నదులు వాగులు,వంకలు, బ్రిడ్జిల వద్దకు వెళ్ళరాదు మీ ప్రయాణాలు వీలైనంత వరకు వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసుకోగలరు. అత్యవసరం అయితే తప్ప ఇల్లు వదిలి బయటకు రాకూడదు. ఈ భారీ వర్షాలకు పిడుగులు పడే సూచనలు ఉన్నందున, ఆరుబయట,చెట్ల కింద ఉండరాదు. పశువులను కూడా బయటకు వదలకండి.అంతేకాకుండా ఎలక్ట్రిక్ వస్తువులు, తడి కరెంటు స్తంభాలు తో జాగ్రత్తగా ఉండాలి, ఈ భారీ వర్షాల నేపథ్యంలో వాగులువంకలు దాటడానికి ఎట్టి పరిస్థితుల్లోప్రయత్నం చేయవద్దని, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలి రావాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ఆదుకోండి

### - పార్టీ కేడర్ కు పిలుపునిచ్చిన టిఆర్ఎస్ ( డి) -తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ



భద్రాచలం సెప్టెంబర్ 1 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణలోభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావస కేంద్రాలను సందర్శించి వారికి తగిన సహాయ చర్యలు చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలకు టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ పిలుపునిచ్చారు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, ప్రజాసేవ చేయడం మన పార్టీ ముఖ్య ఉద్దేశమని, పార్టీ కార్యకర్తలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని, తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి సహాయక చర్యలు చేపట్టాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కార్యకర్తలు ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని నరాల సత్యనారాయణ సూచించారు పునరావస కేంద్రాలు ఉంటే వారికి ఆహారం, నీరు, పాలు, పండ్లు, మెడిసిన్ అందించవలసిందిగా నరాల సత్యనారాయణ తమ కేడర్ కు పిలుపునివ్వడం జరిగింది.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి టి పి టి ఎఫ్



భద్రాచలం సెప్టెంబర్ 1 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఇటీవల కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యు పి ఎస్) ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులను మరో రూపంలో మరోసారి మోసం చేయాలని చూస్తున్నదని, ఏ పెన్షన్ విధానము ప్రత్యామ్నయం కాదని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా అధ్యక్షులు బుటారి రాజు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి, జిల్లా ఉపాధ్యక్షులు తాటి సత్తిబాబు లు అన్నారు. స్థానిక టి పి టి ఎఫ్ కార్యాలయంలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో బి రాజు ఎం రామాచారి టి సత్తిబాబులు మాట్లాడుతూ సెప్టెంబర్ 2024 నుండి అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) వ్యతిరేకిస్తూ అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించిన సందర్భంగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు యూటర్న్ తీసుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, పాత పెన్షన్ విధానం ఉద్యోగుల హక్కు అన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం, గ్యారెంటీ పెన్షన్ స్కీమ్, యూనిఫైడ్ పెన్షన్ స్కీం లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, వెంటనే విరమించుకొని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, ముత్తయ్య, సత్తెమ్మ, ప్రకాష్ రావు, లక్ష్మి, సరస్వతి, రఘునందన్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.